News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :152 | ఖమ్మం | శుక్రవారం, జూలై 10, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ప్రజల త్యాగాల వల్లే పరిశ్రమలు

- హైదరాబాద్ సేఫ్ ప్లేస్
- అందుకే పెట్టుబడులు వస్తున్నాయి
- ఇండియాస్ నెక్ట్స్- జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలని నిర్ణయించామని వెల్లడి
- విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు రావాలని పిలుపు
- "ముంబయి, చెన్నై వంటి నగరాలు ముంపు సమస్య ఎదుర్కొంటున్నాయి
- కాలుష్యం, ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు ఈ ప్రభుత్వం



హైదరాబాద్

ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విషం చిమ్మడం ఆపి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హితవుపలికారు. కాలుష్యపు కోరల నుంచి నగరాన్ని రక్షించేందుకు పరిశ్రమల్ని ఓఆర్ఆర్ వెలుపలకు తరలిస్తామని పునరుద్ఘాటించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం షాబాద్ మండలం సీతారాంపురంలో ప్రీమియర్ ఎనర్జీస్ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి శ్రీకారంచుట్టారు. పరిశ్రమల అవసరాలకు అనగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉండాలని సీఎం ఆకాంక్షించారు. భద్రత ఉండే చోటే ఎక్కువ పెట్టుబడులు వస్తాయన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ అందుకు అత్యంత అనుకూల ప్రదేశమని అభివర్ణించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని షాబాద్ మండ లం



## భారతీయ పరిశ్రమలపై చైనా గుత్తాధిపత్యం

- దేశ ప్రయోజనాలను మోదీ తాకట్టు పెట్టారు: ఖర్గే
- భారత్‌లోని కీలక పరిశ్రమలను చైనాకు అప్పగించిన మోదీ
- దేశ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కల్పిస్తున్నారు
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు



## పీవోకేలో తీవ్ర ఉద్రిక్తత.. పాకిస్థాన్‌కు 48 గంటల అల్టిమేటం!

- 38 డిమాండ్లు నెరవేర్చకపోతే భారీ నిరసనలని జేఏఏసీ హెచ్చరిక
- కశ్మీరీ శరణార్థుల 12 అసెంబ్లీ సీట్ల రద్దుపై రాజుకున్న వివాదం
- విద్యుత్, పిండి సబ్సిడీ వంటి డిమాండ్లతో నెలలుగా కొనసాగుతున్న ఆందోళనలు
- జులై 27న ఎన్నికల నేపథ్యంలో ముజఫరాబాద్‌కు భారీ మార్చ్‌కు



## తెలంగాణ-ఈశాన్య రాష్ట్రాల మధ్య బంధం మరింత బలపడాలి

- కిమ్స్-నెకా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం
- కిమ్స్, నెకా ఆధ్వర్యంలో ఈశాన్య రాష్ట్రాల సంస్కృతిపై అవగాహన కార్యక్రమం
- వారి సంప్రదాయాలను గౌరవించాలన్న మహేశ్ భగవత్
- కార్యక్రమంలో అలరించిన బిహు, మణిపురి నృత్యాలు
- ఆకట్టుకున్న సంప్రదాయ వస్త్రధారణ ప్రదర్శన
- ఈశాన్య రాష్ట్రాల సంస్కృతిపై కిమ్స్ అవగాహన కార్యక్రమం

## ఆస్ట్రేలియాకు మోదీ నిజమైన మిత్రుడు



- ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్
- మెల్‌బోర్న్‌లో భారతీయుల సభలో ప్రశంసలు
- భారత్‌తో బంధం మరింత బలపడిందన్న వ్యాఖ్యలు
- 2023 అహ్మదాబాద్ పర్యటనను గుర్తు చేసిన అల్బనీస్
- క్లిష్ట పరిస్థితుల్లో ముందు స్పందించేది భారతీయులేనని కితాబు
- భారతీయుల వల్ల ఆస్ట్రేలియా

# హైదరాబాద్ ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించాలనేది నా డ్రీమ్

- యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ వర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమం
- పీటీ ఉషతో కలిసి గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్‌ను ప్రారంభించిన రేవంత్‌రెడ్డి
- ఖేలో ఇండియన్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న తెలంగాణ
- 2034లో భారత్ ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది



హైదరాబాద్

ఆటల కోసం తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేసిందన్న సీఎం రేవంత్ రెడ్డి మహాత్మ గాంధీ నుంచి యంగ్ ఇండియా స్ఫూర్తి పొందామని తెలిపారు. మహాత్మాగాంధీ యంగ్ ఇండియా అనే వార్తా పత్రికను నడిపేవారని గుర్తు చేశారు. పీటీ ఉషతో కలిసి యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ వర్సిటీని సీఎం ప్రారంభించారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్‌లో జరిగిన ఈ వేడుకలో స్పోర్ట్స్ - మిగతా 3లో

## గొప్పగా ఎదగండి, ఎక్కువ విజయాలు సాధించండి

- మెల్‌బోర్న్‌లో ప్రవాస భారతీయులకు ప్రధాని మోదీ పిలుపు
- ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ
- దీర్ఘకాలిక పెట్టుబడులకు భారత్ అత్యుత్తమ గమ్యస్థానమన్న మోదీ
- సద్వినియోగం చేసుకోవాలని ఆస్ట్రేలియా సంస్థలకు పిలుపు
- ఇరుదేశాలు విశ్వసనీయ భాగస్వాములుగా ముందుకు సాగాలన్న ప్రధాని






## ఆగస్టు 15లోపు ఈ ఏడాది ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తాం

- హైకోర్టుకు వివరించిన ప్రభుత్వం
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై హైకోర్టులో విచారణ
- ఈ ఏడాది కొత్త అడ్మిషన్లకూ ఫీజు చెల్లిస్తామని వెల్లడి
- ప్రభుత్వ ప్రతిపాదన వ్యతిరేకించిన కళాశాలలు

# రైతులకు భారంగా ఎరువులు



- పెరిగిన ధరలతో అన్నదాతలపై పెట్టుబడి భారం
- ఎరువుల కొరతతో రైతులకు ఇబ్బందులు
- పెరిగిన ఎరువుల ధరతో రైతులపై పెట్టుబడి భారం
- భారీగా పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు

హైదరాబాద్

యూరియా ధర పెరగలేదు కానీ యాప్ ద్వారా కొనుగోలు చేయాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. డీఏపీ ధర పెరగలేదు. కానీ కావాల్సిన నిల్వలు లేని కారణంగా ఇతర కాంప్లెక్స్ ఎరువులు వినియోగించక తప్పని పరిస్థితి నెలకొంది. కాంప్లెక్స్ - మిగతా 3లో



## హర్మూజ్‌లో ఉద్రిక్తతలు ఉన్నా భారత్‌కు చమురు కొరత లేదు

- కానీ ఎల్‌ఎన్జీ, ఎల్‌పీజీపై ముప్పు!
- హర్మూజ్ జలసంధి ఉద్రిక్తతల ప్రభావం భారత్‌పై తక్కువే
- యథాతథంగా భారత్‌కు ముడి చమురు సరఫరా ఉందన్న కెప్లర్
- గ్యాస్ సరఫరాపై మాత్రం టెన్షన్

# హైదరాబాద్ ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించాలనేది నా డ్రీమ్

-మొదటిపేజీ తరువాయి

వర్సిటీ వెబ్‌సైట్, లోగోను పీటీ ఉషతో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. 8వ ఖేలో ఇండియన్ గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రభుత్వ విధానాలే స్పోర్ట్స్‌లో దేశ దుస్థితికి కారణమని, అందుకే క్రీడాకారులను సరైన దిశలో నడిపించడానికి స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు. 1990-2004 మధ్య హైదరాబాద్ చాలా స్పోర్ట్స్ ఈవెంట్స్‌కు ఆతిథ్యం ఇచ్చిందని, గత 20 ఏళ్లలో తెలంగాణలో ఎలాంటి పెద్ద స్పోర్ట్స్ ఈవెంట్స్ పెట్టలేదని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. హైదరాబాద్ ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించాలనేది తమ డ్రీమ్ అని, 2034లో భారత్ ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వనుందని, దానికి హైదరాబాద్ వేదిక కావాలని కోరుకుంటున్నానని వెల్లడించారు.

### దేశానికి సరైన గుర్తింపు రావట్లేదు

ఒలింపిక్స్ పతకాల్లో భారత్ ఎప్పుడూ చివరనే ఉంటుందన్న సీఎం కొంతమంది ఒలింపిక్స్, ఇతర గేమ్స్‌లో రాణించినా దేశానికి సరైన గుర్తింపు రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాలే స్పోర్ట్స్‌లో దేశ దుస్థితికి కారణమని విమర్శించారు. క్రీడాకారులను సరైన దిశలో నడిపించడానికే స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేశామని, క్రీడలను ప్రోత్సహించడానికే స్పోర్ట్స్ పాలసీ తీసుకువచ్చామని పేర్కొన్నారు.

పీటీ ఉష మనందరికి స్ఫూర్తి అని, పీటీ ఉష ఆటల్లో, రాజకీయాల్లో, కెరియర్‌లో అందరికీ స్ఫూర్తి అని రేవంత్ రెడ్డి తెలిపారు. 2018 ఓటమి తర్వాత రేవంత్ రెడ్డి పనైపోయిందని అన్నారని, కానీ లోక్‌సభ ఎన్నికల్లో అతి పెద్ద నియోజకవర్గం నుంచి గెలిచానని, తర్వాత పార్టీ అధ్యక్షుడిని, సీఎం అయ్యానని గుర్తు చేశారు. నవంబర్‌లో ఖేలో ఇండియా గేమ్స్‌కు



ఆతిథ్యం ఇస్తున్నామని, చదువుకుంటే ఉద్యోగం వస్తుందో లేదో తెలియదని, ఆటలు ఆడితే మాత్రం కచ్చితంగా ఉద్యోగం వస్తుందని పేర్కొన్నారు. "ఆటల కోసం తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేసింది. మహాత్మ గాంధీ నుంచి యంగ్ ఇండియా స్ఫూర్తి పొందాం. మహాత్మాగాంధీ యంగ్ ఇండియా అనే వార్తా పత్రికను నడిపేవారు. 1990-2004 మధ్య హైదరాబాద్ చాలా స్పోర్ట్స్ ఈవెంట్స్‌కు ఆతిథ్యం ఇచ్చింది. గత 20 ఏళ్లలో తెలంగాణలో ఎలాంటి పెద్ద స్పోర్ట్స్ ఈవెంట్స్ పెట్టలేదు. హైదరాబాద్ ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించాలనేది నా డ్రీమ్. 2034లో భారత్ ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. దానికి హైదరాబాద్ వేదిక కావాలని కోరుకుంటున్నా"

### ప్రతిభను వెలికితీయడానికి ఉపయోగపడుతుంది

స్పోర్ట్స్ వర్సిటీ ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని పీటీ ఉష తెలిపారు. స్పోర్ట్స్ వర్సిటీ యువ ఆటగాళ్ల ప్రతిభను వెలికితీయడానికి ఉపయోగపడుతుందని అన్నారు. స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. పెద్ద కల కనండి, కష్టపడండి, సాధించండని పేర్కొన్నారు.

# తెలంగాణ-ఈశాన్య రాష్ట్రాల మధ్య బంధం మరింత బలపడాలి

తెలంగాణకు, ఈశాన్య రాష్ట్రాల మధ్య సాంస్కృతిక వారసత్వ బంధాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ లా అండ్ ఆర్డర్ డీజీపీ ఎం.మహేశ్? భగవత్ అన్నారు. కిమ్స్ హాస్పిటల్స్, నార్త్-ఈస్ట్ కనెక్ట్ అసోసియేషన్ (నెకా) సంయుక్తంగా సికింద్రాబాద్‌లోని కిమ్స్ హాస్పిటల్స్‌లో ఇవాళ నిర్వహించిన 'ఈశాన్య రాష్ట్రాల సంస్కృతి అవగాహన కార్యక్రమం'లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఈశాన్య రాష్ట్రాల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, భాషల గురించి సమగ్ర అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని డీజీపీ భగవత్ వ్యాఖ్యానించారు. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన అనేక మంది తెలంగాణలో, అందులోనూ ముఖ్యంగా హైదరాబాద్‌లో విద్య, ఉద్యోగాలు, వైద్య రంగాల్లో సేవలందిస్తున్నారన్నారు. వారి సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించి పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన వివరించారు.

### ఈశాన్య రాష్ట్రాల సంప్రదాయ వస్త్రాధరణలో యువతులు

"భారతదేశ వైవిధ్యాన్ని దగ్గర చేయడం, ఈశాన్య రాష్ట్రాల ప్రజల పట్ల పరస్పర అవగాహన, గౌరవాన్ని పెంపొందించడం, సమ్మిళిత సమాజ నిర్మాణానికి తోడ్పడడమే నెకా ముఖ్య లక్ష్యం"

### అలరించే సంప్రదాయ నృత్యాలతో

తమ ఆసుపత్రుల్లో ఈశాన్య రాష్ట్రాలకు చెందిన అనేక మంది నర్సింగ్, పారామెడికల్‌తో పాటు ఇతర విభాగాల్లో సేవలందిస్తున్నారని కిమ్స్ హాస్పిటల్స్ ఛైర్మన్ డా.బి.భాస్కరరావు



తెలిపారు. వారి ప్రత్యేక సంస్కృతి, జీవన విధానాన్ని అర్థం చేసుకుని, వారికి మరింత ఆత్మీయమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశాయి. అస్సాం సంప్రదాయ బిహు నృత్యం, ఎనిమిది ఈశాన్య రాష్ట్రాల సంప్రదాయ వస్త్రధారణ ప్రదర్శన, మణిపురి నృత్యం ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

### వేడుకకు హాజరైన ప్రముఖులు

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) ప్రొఫెసర్ అజైలియు నియుమై ఈశాన్య రాష్ట్రాల సామాజిక, సాంస్కృతిక విశిష్టత గురించి వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ ఎం.సోమశేఖర్ కూడా ప్రసంగించారు. ఈ వేడుకల్లో నెకా అధ్యక్షుడు పాపారావు బియ్యాల, ఉపాధ్యక్షుడు గౌతమ్ సవాంగ్, కోశాధికారి అడ్వొకేట్ స్టీఫెన్ రోనోజిత్ సేన్, బోర్డు సభ్యులు డా. కె. రాజేశ్వరరావు, శ్రీధర్ ముప్పిడి, కిమ్స్ మెడికల్ ఆపరేషన్స్ డైరెక్టర్ డా.సంబిత్ సాహు తదితరులు పాల్గొన్నారు.


# ఆగస్టు 15లోపు ఈ ఏడాది ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తాం

ఆగస్టు 15వ తేదీలోపు ఈ ఏడాదికి సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తామని ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. 2, 3, 4వ సంవత్సరం విద్యార్థులకూ ఫీజు చెల్లిస్తామని పేర్కొంది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్?మెంట్ చెల్లించడం లేదంటూ పలు ఇంజినీరింగ్ కళాశాలలు హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై హైకోర్టులో విచారణ సందర్భంగా ప్రభుత్వ ప్రతిపాదనను పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వ్యతిరేకించారు. కొన్నేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడం లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. ఆ బకాయిలు దాదాపు రూ.10 వేల కోట్లు ఉంటుందన్నారు. 2023 నుంచి ఉన్న పెండింగ్‌ల బకాయిలు వెంటనే చెల్లించాలని కళాశాలల యాజమాన్యాలు డిమాండ్ చేశాయి. తర్వాత కొంత గడువుతో మిగతా బకాయిలు చెల్లించేలా చూడాలని హైకోర్టును కోరారు. గత విచారణలో జీవో9లో నాలుగు నిబంధనలపై షరతు విధించింది. అందులో కొన్ని నిబంధలపై విధించిన స్టే ఎత్తివేయాలని ప్రభుత్వం హైకోర్టుకు విజ్ఞప్తి చేసింది. స్టే వల్ల కొత్తగా చేరిన విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది.

### అసలేం జరిగిందంటే?

ఇంజినీరింగ్ ప్రవేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఇటీవల ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన




విషయం తెలిసిందే. దీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకపోవడంతోపాటు, ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఫీజులను విద్యార్థుల అకౌంట్లలో వేస్తామంటూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను సవాలు చేస్తూ పలు కళాశాలలు పిటిషన్‌లు దాఖలు చేశాయి. వీటిపై విచారణ చేపట్టిన హైకోర్టు విద్యార్థుల నుంచి కళాశాలలు ఫీజులు వసూలు చేసుకోవచ్చంటూ జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను తొలగించాలని కోరుతూ ప్రభుత్వం పిటిషన్?ను దాఖలు చేసింది. వీటిపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి బుధవారం

మరోసారి విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయవద్దంటూనే గడువు కోరుతున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఫీజులు విద్యార్థుల అకౌంట్లలో జమయ్యాక వారు చెల్లించకపోతే బకాయిల బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందో లేదో చెప్పాలని వారు ప్రశ్నించారు. రూ.2,800 కోట్ల బకాయి ఉండగా రూ.250 కోట్లు మాత్రమే కేటాయింపు చేశారని పేర్కొన్నారు. గత బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారన్నదానిపై స్పష్టత ఇవ్వడంలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది శ్రీరఘురాం వాదనలు వినిపిస్తూ అడ్మిషన్లు ఈనెల 10 నుంచి ప్రారంభం కానున్నాయన్నారు. ఫీజు చెల్లించనట్లయితే అడ్మిషన్‌లను కాలేజీలు నిరాకరిస్తున్నాయని హైకోర్టుకు వివరించారు. మధ్యంతర ఉత్తర్వుల కారణంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు ఫీజులు చెల్లించలేక నష్టపోయే ప్రమాదం ఉందని వాదనలు వినిపించారు.

## ప్రజల త్యాగాల వల్లే పరిశ్రమలు

-మొదటిపేజీ తరువాయి

శ్రీధర్‌బాబు, స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయని అభినందించారు. అత్యంత నివాస అనుకూల నగరాల జాబితాలో హైదరాబాద్ ముందు ఉన్నప్పటికీ కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు వేధిస్తున్నాయని వాటి శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలతో ముందుకెళుతోందని సీఎం వివరించారు.

### ప్రజల త్యాగాల వల్లే పరిశ్రమలు

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతీ సంవత్సరం 1.10 లక్షల మంది యువత ఇంజినీరింగ్ పట్టాలతో బయటకి వస్తున్నారన్న ఆయన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు రావాలని కోరారు. బ్లూకాలర్ ఎంప్లాయిస్‌లో కొత్త స్కిల్స్ పెంచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని వెల్లడించారు.

### హైదరాబాద్‌ను కూడా కాలుష్య సమస్య వేధిస్తోంది

గతంలోనూ రంగారెడ్డి జిల్లా ప్రజల త్యాగాల వల్లే ఓఆర్ఆర్, పరిశ్రమలు వచ్చాయని సీఎం కొనియాడారు. అత్యంత నివాస అనుకూల నగరాల జాబితాలో హైదరాబాద్ ముందుంటుందని, అయినప్పటికీ హైదరాబాద్‌ను కూడా కాలుష్య సమస్య వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ 1.34 కోట్ల మంది నివసిస్తున్నారని, అందుకే సిటీలో ఉన్న పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. పెరి అర్బన్ రీజియన్‌లో ప్రత్యేక మాన్యుఫ్యాక్చరింగ్ జోన్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. "ముంబయి, చెన్నై వంటి నగరాలు ముంపు సమస్య ఎదుర్కొంటున్నాయి. కాలుష్యం, ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు ఈ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఓఆర్ఆర్ లోపలున్న పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలని నిర్ణయించాం. పెరి అర్బన్ రీజియన్‌లో ప్రత్యేక మాన్యుఫాక్చరింగ్ జోన్లు ఏర్పాటు చేస్తున్నాం. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థికవ్యవస్థగా ఎదుగుతుంది. బ్లూకాలర్ ఎంప్లాయిస్‌లో కొత్త స్కిల్స్ పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పుతున్నాం. ఏటా 1.10 లక్షల మంది యువత ఇంజినీరింగ్ పట్టాలతో బయటికి వస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు రావాలి. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉండాలి"

### ఏడాదిలోనే పరిశ్రమ

పెట్టుబడులతో పాటు ఆవిష్కరణలు, ఉత్పత్తిని తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీలో పాలసీనే తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని స్పష్టం చేశారు. 75 ఎకరాల్లో కేవలం ఏడాదిలోనే పరిశ్రమ నెలకొల్పడం పట్ల ప్రీమియర్ ఎనర్జీస్ యాజమాన్యాన్ని అభినందించిన సీఎం స్థానికులకు ప్రాధాన్యం ఇచ్చి ఉపాధి కల్పించాలని కోరారు.

## రైతులకు భారంగా ఎరువులు

-మొదటిపేజీ తరువాయి

ఎరువులైనా సరైన ధరకు దొరుకుతున్నాయా అంటే గతేడాదితో పోల్చితే ఎరువుల ధరలు రూ.300 నుంచి రూ.800 వరకు పెరిగాయి. పెరిగిన ఎరువుల ధరలతో రైతులకు పెట్టుబడి భారం కానుంది. ఎరువులకే 40 నుంచి 50 శాతం మేర ఖర్చు చేయాల్సి వస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెరిగిన ఎరువుల ధరలపై ప్రభావం రైతులపై ఎలా పడుతుందో తెలుసుకుందాం.

### పెరిగిన ఎరువుల ధరతో రైతులపై పెట్టుబడి భారం

డీఏపీ, యూరియా తప్ప మిగిలిన అన్ని కాంప్లెక్స్ ఎరువుల ధర రూ.300 - రూ.800 వరకు పెరిగాయి. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ముడి సరకు రాక ఎరువుల ఉత్పత్తి నిలిచిపోయి పలు కంపెనీలు మూతపడ్డాయి. కాంప్లెక్స్ ఎరువులతో పాటు పొటాష్?? ధర రూ.1,800 - రూ.2,100, సింగిల్ సూపర్ పాస్పేట్ ధర రూ.650 - రూ.775కు పెరిగింది. పలుచోట్ల కాంప్లెక్స్ ఎరువులు కొనుగోలు చేస్తేనే డీఏపీ అమ్ముతామని దుకాణదారులు ఆంక్షలు పెడుతున్నారు. దీంతో రైతులకు ఎరువులపై పెట్టుబడి శాతం పెరగనుంది. డీఏపీ మందు బస్తాలు గతంలో అన్ని షాపుల్లో విరివిగా దొరికేవి. ఇప్పుడు వీటి కొరత ఏర్పడింది. 2020 బస్తా రూ.2,150 ఉంది. రైతులు చేసే పనులకు అదనపు ఖర్చులే ఎక్కువగా ఉన్నాయి. రైతులందరు ఆన్‌లైన్‌లో యూరియా బుక్? చేసుకోలేకపోతున్నారు.

### అందుబాటులో లేని యూరియా, డీఏపీ ఎరువులు

డీఏపీ, యూరియా ధరలు పెంచకుండా కేంద్రం రాయితీని కొనసాగించడంతో రైతులు కొంత ఊపిరి పీల్చుకున్నారు. కానీ డీఏపీ సరిపడా నిల్వలు లేవు. ఇతర కాంప్లెక్స్ ఎరువులను తప్పక కొనుగోలు చేయాల్సి వస్తోంది. పెరిగిన ధరలు భారంగా మారుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది వానాకాలంలో సుమారు 13 లక్షల ఎకరాలు, యాసంగిలో 10 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తుంటారు. కాంప్లెక్స్ ఎరువుల ధరల మోతతో చాలా మంది రైతులు తక్కువ ధరకు వచ్చే యూరియాను ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీంతో నత్రజని శాతం పెరిగి పంటలకు చీడపీడలు సోకి దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎరువుల పెట్టుబడి పెరుగుతున్న నేపథ్యంలో నానో ఎరువులు వాడటం ద్వారా పెట్టుబడి భారం తగ్గుతుందని, తద్వారా నేలసారం దెబ్బతినకుండా ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

## మెట్రో ముందుకు సాగనివ్వండి..

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-ఎఎ విస్తరణ పనులకు అవసరమైన అనుమతులు మంజూరు చేయడంతో పాటు, మెట్రో ఫేజ్-ఎను తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులకు లేఖలు రాశారు. ఈ మేరకు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర బొగ్గు- గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిలకు సీఎం రేవంత్ రెడ్డి విడివిడిగా లేఖలు రాసి పంపారు. ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన ఉన్నత స్థాయి సమావేశాల్లో తీసుకున్న కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.గత సమావేశాల నిర్ణయాల ప్రకారం.. మెట్రో ఫేజ్-ఎ ఆస్తుల విలువను నిర్ధారించడం, అధిక వడ్డీ రుణాల పునర్వ్యవస్థీకరణ బాధ్యతలతో పాటు, హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఎఎ విస్తరణకు అవసరమైన దీర్ఘకాలిక ఆర్థిక వనరుల సమీకరణపై సమగ్ర అధ్యయనం నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వ నోడల్ ఏజెన్సీ అయిన ఎస్‌బీఐ క్యాప్స్ ను నియమించాలని ఉమ్మడిగా అంగీకరించారు. అయితే, ఈ విషయంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ను ఖరారు చేయకపోవడం, ఎస్‌బీఐ క్యాప్స్‌కు అధికారికంగా బాధ్యతలు అప్పగించడంలో జాప్యం జరగడంపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.ఈ జాప్యం వల్ల హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఎ నిర్వహణలో రోజువారీ ఇబ్బందులు, అనిశ్చితి ఎదురవుతున్నాయని, అలాగే ఫేజ్-ఎఎ డీపీఆర్‌ల ఆమోదం, నిధుల సమీకరణ ప్రక్రియలు ఆలస్యమవుతున్నాయని తన లేఖల్లో రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఫలితంగా ప్రాజెక్టు వ్యయం భారీగా పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ భవిష్యత్ ప్రజా రవాణా అవసరాలకు అత్యంత కీలకమైన హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఎఎ విస్తరణ పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం కాకూడదని స్పష్టం చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఈ విషయంలో ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, మనోహర్‌లాల్ ఖట్టర్‌లు వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని ఎస్‌బీఐ క్యాప్స్ నియామక ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని కోరారు.జూన్ నెలలో 23న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనం, ఫేజ్-2 విస్తరణపై కేంద్ర మంత్రులతో జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. ఈ భేటీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెట్రో ఫేజ్-1 ఆస్తుల విలువ నిర్ధారణ (వాల్యూయేషన్), స్వాధీనానికి అవసరమైన లోన్ సేకరణ, రుణ సంస్థ ఎంపికతో పాటు, ఫేజ్-2 విస్తరణకు అయ్యే నిర్మాణ వ్యయం, దీర్ఘకాలిక రుణాల సేకరణపై సమగ్ర అధ్యయనం చేసేందుకు ఒక ప్రత్యేక కన్సల్టెంట్‌ను నియమించాలని కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడిగా ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ నిర్ణయంతో మెట్రో విస్తరణ, స్వాధీన ప్రక్రియలకు ఉన్న ఆటంకాలు తొలగిపోయాయి.

## గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ ముగ్గురు యువకులు

- రూ.64 వేల విలువైన ఎండు గంజాయి, బైక్, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం -- మరో ముగ్గురి కోసం గాలింపు




**పాలకుర్తి/మహబూబాబాద్,(ఎన న్యూస్) ప్రతినిధి పల్లె దేవేందర్ గౌడ్ :** మహబూబాబాద్ పట్టణంలోని గాయత్రి గుట్ట ప్రాంతంలో గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.64 వేల విలువైన 1 కిలో ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. టౌన్ ఇన్‌స్పెక్టర్ రఘుపతి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నిందితులు హలవత్ నిశాంత్ (26), వాంకుడోత్ ప్రవీణ్ కుమార్ (25), బోట్ల సాయి చరణ్ (25)లను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న 1 కిలో ఎండు గంజాయితో పాటు ఒక బజాజ్ మోటార్‌సైకిల్, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న బోడ వినోద్, భూక్యా వీర, జి. ప్రశాంత్‌ల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్‌స్పెక్టర్ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగం, రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పొలం వద్ద నిద్రిస్తున్న యువకుడి దారుణ హత్య..!

- మల్దకల్ మండలం ఉలిగేపల్లిలో గ్రామంలో చోటు చేసుకున్న ఘటన..
- ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు...



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** మల్దకల్: మండలం ఉలిగేపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. పొలం వద్ద నిద్రిస్తున్న బోయ మహేష్ (22) అనే యువకుడు బుధవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. హత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భార్యపై కోడవలితో భర్త దాడి...పరిస్థితి విషమం

పోలీసుల అదుపులో భర్త తిమ్మప్ప..



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** మల్దకల్ మండలం,మల్లెందొడ్డి గ్రామంలో భార్యాభర్తల మధ్య గొడవల్లో భర్త తిమ్మప్ప భార్యా మహేశ్వరిపై కొడవలితో తలపై దాడి చెయ్యగా మహేశ్వరికి తీవ్ర గాయలయ్యాయి..చికిత్స నిమిత్తం గద్వాల ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్సకోసం కర్నూల్ ఆసుపత్రికి తరలించారు..కగా భర్త తిమ్మప్ప వ్యసనలకు బానిసై తరుచు భార్యతో గొడవ పడే వాడని మద్యం మత్తులోనే భార్యపై దాడి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు..

## నూతన మీసేవ కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



**సి కె న్యూస్ ప్రతినిధి** గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, పారదర్శకంగా అందుబాటులోకి రావడంలో మీసేవ కేంద్రాలది కీలక పాత్ర – ఆడే గజేందర్

నేడు నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాన్ని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు

ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, పారదర్శకంగా అందుబాటులోకి రావడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, జనన--మరణ ధ్రువపత్రాలు, పింఛన్, సంక్షేమ పథకాల దరఖాస్తులు తదితర ప్రభుత్వ సేవలను ప్రజలు ఒకే చోట పొందేలా మీసేవ కేంద్రాలు ఉపయోగపడతాయని తెలిపారు

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు

# హై జంప్ మ్యాట్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**సి కె న్యూస్ ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలోనీ జిల్లా క్రీడా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన హై జంప్ మ్యాట్, మల్టీ డిజిటల్ ప్యానెల్ యూనిట్ లను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ మీట్ సందర్భంగా అథ్లెటిక్ అసోసియేషన్ కోరిన విధంగా, జిల్లాలోని నేషనల్, స్టేట్ మెడలిస్టుల సౌకర్యార్థం ప్రభుత్వ గ్రాంట్ నిధులు 4.95 లక్షలతో హై జంప్ మ్యాట్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులకు ఇప్పటికే యూనిఫామ్స్, షూస్ వంటి కనీస వసతులు కల్పించామని, విద్యాశాఖ అందజేసిన డిజిటల్ ప్యానెల్ యూనిట్ లను ప్రారంభించుకోవడం జరిగిందని వివరించారు. త్వరలోనే స్విమ్మింగ్ పూల్ వద్ద టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, అలాగే స్కూల్‌లో గీజర్, పెయింటింగ్ పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు కోరిన విధంగా డైట్ సమస్యను కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామన్నారు. జిల్లాకు గర్వకారణమైన ఈ స్పోర్ట్స్ స్కూల్ నుండి ఎంతో మంది క్రీడాకారులు మెడల్స్ సాధిస్తున్నారని కొనియాడారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగానే 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ' లాంచ్



కానుందని చెప్తూ.. జిల్లాలో జూడో, రెస్లింగ్, కబడ్డీ మ్యాట్లను సిఎస్ఆర్ నిధుల ద్వారా త్వరలోనే ఏర్పాటు చేసి క్రీడా మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా పలువురు క్రీడా విద్యార్థుల హై జంప్ ప్రదర్శనను కలెక్టర్ తిలకించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ దయానంద్ రెడ్డి, గిరిజన సంక్షేమ క్రీడల అధికారి పార్థసారథి, కోచ్ లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# "సర్ "ప్రక్రియను పరిశీలించిన.... బిజెపి జిల్లా" సర్ " కన్వీనర్ వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ .

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 9.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో నీ సంగెం గ్రామంలో నిర్వహిస్తున్న"" సర్ "" ఓటర్ల సవరణ ప్రక్రియను బూతుల వారిగా 221,222,223,224 బూతులలో బిఎల్ఓ లతో , పార్టీ నుండి ఏర్పాటుచేసిన బిఎల్ఎ 2 తో కలిసి" సర్ " జిల్లా కన్వీనర్ వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించడం జరిగింది. వారు ఓటర్లతో, బి ఎల్ ఓ లతో మాట్లాడుతూ ఈ ఓటర్ల సర్వే ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని, అలాగే ఈ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిబద్ధతతో పూర్తి చేయాలని వారు ,వారికి తెలియ జే శారు. ఇలాగే మండలంలో అన్ని గ్రామాల్లో ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ఇందులో బూతుల వారిగా భారతీయ జనతా పార్టీ నియమించినటువంటి దీూా 2 లు విరివిగా పాల్గొని పి బిఎల్ఓ లకు సహకరించాలని తెలియజేశారు. ఈ గ్రామంలో "సర్ " ప్రక్రియ కు చాలా మంచి స్పందన ఉందని వారు బిఎల్ఓ లను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, "సర్" అసెంబ్లీ కో కన్వీనర్ శ్రీ ఏలే చంద్రశేఖర్ , భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ,దీూా 1 శ్రీ చందా మహేందర్ గుప్తా , భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కొప్పుల యాది రెడ్డి , బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ సంఘం గ్రామం , కందుల తానేష్ గౌడు సంఘం గ్రామం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీ లోడే లింగస్వామి , బిజెపి మండల నాయకులు రాధారపు మల్లేశం , గంగాపురం లాలయ్య , గంగాపురం శ్రీనివాస్, మండలోజు




రాజేశ్వర చారి మహేష్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో బ్రతుకు కొంసం జీవన పోరాటం,

**జూలై 09 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలో కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద గొడుగుపల్లి గ్రామానికి చెందిన నర్సవ్వ అనే వృద్ధురాలు నిరుపేదరికంతో మొక్కజొన్న కంకులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది. భర్త చనిపోవడంతో ఒంటరిదైన ఆమె, కుటుంబ పోషణ కోసం రోడ్డు పక్కన మక్క బుట్టలు కాలుస్తూ బతుకుదెరువు వెతుక్కుంటోంది. ఆమెకు ఒక కూతురు ఉండగా, ఆమె కూడా మక్క బుట్టలు అమ్ముకుంటూనే జీవితాన్ని నెట్టుకొస్తోంది. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్న ఈ కుటుంబం నిత్యం ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతోంది. చేగుంట గాంధీ విగ్రహం వైపు వచ్చే ప్రజలు, వాహనదారులు ఎవరైనా చిన్న చిన్న తినుబండారాలు కొనాలనుకుంటే.. ఈ నిరుపేద తల్లి, కూతుళ్ల దగ్గరే కొనుగోలు చేసి వీరికి ఆర్థికంగా కొద్దిగా సహాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు. మనమిచ్చే చిన్న ప్రోత్సాహం వారి కుటుంబానికి పెద్ద కొండంత అండగా నిలుస్తుందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.




# దైవ సంకల్పంతో నెరవేర్చిన మున్సిపల్ ఎన్నికల హామీ



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

యాత్రను జెండా ఊపి ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ దీూా కేశవ్ గారు వీరితో పాటు దీ=ూ మున్సిపల్ కౌన్సిలర్ లు

37 వ వార్డ్ కౌన్సిలర్ గంగాళం మంజులరాణి అద్వర్యం లో వార్డ్ ప్రజల ఆకాంక్ష మేరకు మెజారిటీ మహిళలకు 70 మంది కి కాశి అయోధ్య యాత్ర ను ఏర్పాటు చేయడం జరిగింది

కానీ అన్ని వార్డ్ ల్లో కౌన్సిలర్ లు మగవాళ్లకు (యూత్) గోవా ట్రిప్ లు ఏర్పాటు చేయించి ఎంజాయ్ చేయిస్తున్నారు

దానికి భిన్నంగా 37 వ వార్డ్ లో మహిళలకు భక్తి యాత్ర పేరిట కాశీ అయోధ్య యాత్రను ఏర్పాటు చేయడం తో వార్డ్ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

ఈ యాత్ర 09-07-2026నుంచి15-07-2026వరకు ఈ యాత్ర కొనసాగుతుంది ప్రయాగ్రాజ్,అయోధ్య,కాశీ దర్శనాలు చేసి రావడం జరుగుతుంది అని ఈ యాత్ర నిర్వాహకులు చిత్తారి కిరణ్,వీరేశ్, కుర్వరాము,అనిరుద్ గౌడ్,శివరాం గౌడ్,అరుణ్ తదితరులు తెలియజేశారు

# ఘనంగా మంత్రి సీతక్క పుట్టినరోజు వేడుకలు

**సి కే న్యూస్** గుంజేడు ముసలమ్మ సన్నిధిలో సీతక్క 55వ జన్మదిన వేడుకలు కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

గుంజేడు ముసలమ్మ సన్నిధిలో ఆటపాటలతో కోలాహంగా, ఒక పండుగ వాతావరణ మధ్యలో...

మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య,ాజజ మెంబర్ చల్ల నారాయణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరమైన మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి రూప్ సింగ్

సర్పంచులు

ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అనంతరం తమ ప్రియతమ నాయకురాలిని కలిసి స్వయంగా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పాలని ములుగు తరలి వెళ్లారు

## భద్రాద్రి జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా రాసమల్ల రాము నియామకం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 09,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా భద్రాచలం పట్టణానికి చెందిన రాసమల్ల రామును నియమించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. నియామకం అనంతరం రాసమల్ల రాము మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన జిల్లా చైర్మన్ గద్దల రమేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన మెహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి, ఎస్సీ సెల్ అభివృద్ధికి కృషి చేస్తానని రాసమల్ల రాము పేర్కొన్నారు.,

## పలు వివాహా వేడుకలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగిన పలు వివాహా వేడుకలకు లిబాసు హనుమంతు నాయుడు గారు హాజరై, నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి, ఆశీర్వదించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు....

ఈ కార్యక్రమంలో పటేల్ జనార్దన్ రెడ్డి, వెంకటేష్ నాయుడు,మోనేష్,శేఖర్ నాయుడు,బాసు గోపాల్,రాజు నాయుడు,కిష్టప్ప,బాసు బొజ్జయ్య నాయుడు,శ్రీకాంత్,రమేష్,నాగరాజు,హరిబాబు,గంజిపేట అరవింద్, బజారి, మాలిక్,రజిని బాబు,పరమేష్, తిమ్మారెడ్డి,రాజు,మహేష్,ఆంజనేయులు,నరసింహులు, తిమ్మప్ప, రవి, రాజు,వినయ్ మరియు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

## అదిలాబాద్ గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీని కలిసిన జిల్లా నాయకులు.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 9.** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీబీనగర్ ఏఎమ్స్ హాస్పిటల్ ని పరిశీలనకు వచ్చిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఆదిలాబాద్ గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా



స్వాగతం పలికిన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ మంద నరసింహ ముదిరాజ్ సంఘం గ్రామం, కొత్త రామచంద్రు వెంకటపురం గ్రామం, జిల్లా నాయకులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేపల్లె వాడ నుంచి రైతు ఆశీర్వాద సభకు భారీగా తరలిన రైతాంగం

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మధిర నియోజకవర్గంలో.. చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డు జగన్నాథపురం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభతో పాటు నిర్వహిస్తున్న రైతు అగ్రి షోకు రేపల్లెవాడ గ్రామ రైతులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. రేపల్లె వాడ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ప్రత్యేక వాహనాల్లో సభకు తరలించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత, నూతన పరికరాలు, పంటల సాగులో వినూత్న విధానాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు రైతులు ఆసక్తి కనబరిచారు. లి రైతు సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, వ్యవసాయాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై అవగాహన కల్పించే వేదికగా రైతు అగ్రి షో ఉపయోగపడుతుందని సభతో పాటు అగ్రి షోను సందర్శించేందుకు రేపల్లె వాడ రైతులు ఉత్సాహంగా తరలివెళ్లడం విశేషంగా నిలిచింది.



## శ్రీశ్రీశ్రీ అంజనేయ స్వామి ధ్వజస్తంభం, బొడ్రాయి,విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఈరోజు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం నేతివోనిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ అంజనేయ స్వామి, శివ పార్వతి,గణపతి, నందీశ్వర, నవగ్రహా,నాగదేవత,బొడ్రాయి,ధ్వజస్తంభం మరియు వాల్మీకి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు హాజరై,కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వార్ల ఆశీస్సులను పొందారు..... అనంతరం,బాసు హనుమంతు నాయుడు గారిని గ్రామ సర్పంచు,నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు....

అంతక ముందు, గ్రామ సర్పంచు,నాయకులు,గ్రామస్తులు బాసు హనుమంతు నాయుడు గారిని డోలు మేళాలతో బాణాసంచ కాలుస్తూ,పెద్ద ఎత్తున స్వాగతం పలికారు...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

గ్రామంలో దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి నెలకొల్పుతోందని పేర్కొన్నారు.... గ్రామంలో ధ్వజస్తంభం,బొడ్రాయి,విగ్రహ ప్రతిష్ట చేసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు...

స్వామివార్ల ఆశీస్సులతో నియోజకవర్గ మరియు గ్రామ ప్రజలు,రైతులు ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.....

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు పద్మ వెంకటేష్ నాయక్,శేఖర్ నాయుడు,అవని శ్రీ,మోనేష్,జనార్ధన్,హనుమంతు,వెంకటేష్ నాయుడు,ఇద్దుంగోవిందు,జయరాములు,నాగేంద్ర,గంజిపేట అరవింద్,చిన్న,రజిని బాబు,పెద్ద ఈరన్న, తిమ్మప్ప,నరసింహులు, అశోక్, పరమేష్, మహేష్, ఆంజనేయులు,చిన్న తిమ్మప్ప, హరికృష్ణ,రమేష్,నాగరాజు,పరశురాముడు, లక్ష్మణ, మల్లికార్జున్, మహేందర్, నరేష్,రవి, వీరేష్, భాస్కర్,నరసింహులు, గోవిందు,మరియు పార్టీ నాయకులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు......

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

- బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పిల్లుట్ల రఘు



**మఠంపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్** గుగులోతు మఠంపల్లి మండలం పరిధిలో ఉన్న మామిడి చెట్టు తండాలో గుగులోతు నాగేందర్ వెడ్స్ కల్పన నూతన వధూవరులను బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పిలుట్ల రఘు ఆశీర్వదించి రఘున్న కానుకగా కిట్టు అందజేశారు వెండి మెట్టెలు వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేసి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు నియోజకవర్గ పరిధిలో ఏ కార్యక్రమం జరిగినా మీ రఘు అన్నమీ వెంటఉంటాడని తెలియజేశారు అదేవిధంగా వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొని వారిని ఆనందింప చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కోలాటం మాస్టర్ బానోతు జగన్ నాయక్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్ కంటెస్టెడ్ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థి సపావత్ సుమన్ నాయక్ మై హోమ్ గ్రాండ్ హోటల్ అధినేత శంకర్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ బాలాజీ నాయక్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మీడియా మిత్రునీ పరామర్శించిన,

మీడియా మిత్రుల బృందం



**జూలై 09 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల్, ఏవిఆర్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయుడు ఎర్రం రవిందర్ కు ఇటీవల కాలుకు చికిత్స(సర్జరీ) అయినందున విషయం తెలుసుకున్న చేగుంట మండల మీడియా మిత్రుల బృందం గురువారం తన సగృహంలో కలిసి పరమర్శించారు, కాలుకు జరిగిన ఆపరేషన్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమం లో పాత్రికేయులు మొహమ్మద్ ముజామిల్, కొండి శ్రీనివాస్, ప్రకాష్, అన్నం మహేష్, స్టాలిన్ నర్సింలు, చిక్కుడు మహేష్, నాగార్జున, సోమ ప్రవీణ్, దేవేందర్, శ్రావణ్, సతీష్, పాల్గొన్నారు.

## భూ సమస్యలు లేని భూ భారతి, రి సర్వే కావాలి,



జిల్లా ఏ డి, కిషన్ వెల్లడి

**జూలై 09 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట పట్టణ కేంద్రంలో గురువారం నాడు నిర్వహించిన, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న భూభారతి,రీసర్వే కార్యక్రమంలో భాగంగా చేగుంట పట్టణ కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,
ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఏ డి,కిషన్, డిఏ రాంరెడ్డి, ఆర్డిఓ బావయ్యా హాజరయ్యారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న
భూముల రీ సర్వే కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకారాలు అందించాలని రీసర్వే పై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా అన్ని విధాలుగా అధికారులకు
సహాయ సహకారాలు అందించాలనీ . అన్నారు. తూప్రాన్ ఆర్డిఓ బావయ్యా మాట్లాడుతూ, ప్రజలకు,రెవెన్యూ అధికారులు అన్ని విధాలుగా సహాయ సహకారం అందిస్తాం, భూముల రీసర్వే పై ప్రజలు కూడా సహకరించాలని కొని ఆడారు.
మొదటిసారి చేగుంట గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చినా సందర్భంగా ఏ డి కిషన్, డి ఐ, రాంరెడ్డి, ఆర్ డి ఓ బావయ్యా, ట్రైనింగ్ కలెక్టర్ హైమద్ పాషా, తహసిల్దార్ బల్ లక్ష్మి,
పాలకవర్గం సభ్యులు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించరు,ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభ విజయవంతానికి కాంగ్రెస్ శ్రేణుల కృషి అవసరం

**(సీ కే న్యూస్) ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జులై 09 2026:** రేపు జరిగే మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురంలో ముఖ్యమంత్రి
రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు.
రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లకు సంబంధించి గురువారం సాయంత్రం 5 గంటలకు ఏన్కూరులోని కమ్మవారి కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం, అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ నుంచి కనీసం 100 నుంచి 150 మంది రైతులు, పార్టీ శ్రేణులు సభకు హాజరయ్యేలా సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలను చురుకుగా నిర్వహిస్తూ, ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా వివరించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. రైతులు, మహిళలు, యువత, పేద కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన



కల్పించాలని కోరారు. అదేవిధంగా ఏన్కూరు మండలానికి చెందిన సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విభాగాల అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, బూత్ స్థాయి ప్రతినిధులు, గ్రామ శాఖా అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు ఈ కార్యక్రమానికి హాజరై సభ విజయానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, వివిధ గ్రామాల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డు లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో కలిసి మెగా రైతు మేళాను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగునీరు, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ యాంత్రీకరణ, మార్క్‌ఫెడ్ కార్యకలాపాల బలోపేతానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని పేర్కొన్నారు.

రైతుల ఆదాయం పెంచి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9,000 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ధాన్యం, మొక్కజొన్న, జొన్నల కొనుగోలు ద్వారా రైతులను అన్ని విధాలా ఆదుకున్నామని తెలిపారు. మాటలతో కాదు... చేతలతో రైతు సంక్షేమాన్ని నిరూపిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు నేటికీ రైతులకు నీరందిస్తున్నాయని, రైతుల సంక్షేమానికి శాశ్వత పరిష్కారాలే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

రైతే దేశానికి వెన్నెముక అని, ఆ వెన్నెముకను మరింత బలోపేతం చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారు తెలిపారు.

## ఓటర్ల సవరణ కార్యక్రమంను విజయవంతం చేయండి

గ్రామ బిఆర్ఎస్ పార్టీ బిఎల్వోలు గుగులోతు నరేందర్ నాయక్ సందీప్ నాయక్



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న గారకుంట తండా గ్రామంలో ఓటర్ల సవరణ కార్యక్రమం విజయవంతం చేయండి అని గ్రామ బిఆర్ఎస్ పార్టీ బిఎల్వోలు గుగులోతు నరేందర్ నాయక్ సందీప్ నాయక్ అన్నారు గ్రామంలో బి ఎల్ ఓ అంగన్వాడి టీచర్ కవిత తో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓటర్లకు కీలక అలర్ట్ జారి చేశారు మీ ఓటు భద్రంగా ఉండాలంటే ఎన్ యు మూ రేషన్ ఫారం ఈ ఎఫ్ ను జూలై 14 లోపు తప్పనిసరిగా సమర్పించండి అని పూర్తి చేసిన ఫారం ను మీ బిఎల్ఓ కు గడువులోప సమర్పించకపోతే జులై 21న విడుదలయ్యే ముసాయిదా ఓట్ల జాబితాలో మీ పేరు లేకపోయే అవకాశం ఉంటది అని వారు అన్నారు తక్షణమే మీకు ఇచ్చిన పామును నింపి గ్రామ బిఎల్వోలుకు అందజేయాలని ఇవ్వని పక్షంలో ఓట్లు లిస్టులో మీ యొక్క ఓటు నమోదు కాదు అని ఓటర్లకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ఓటర్లు ఒంటెద్దు వీరారెడ్డి గుగులోతువెంకట్రామ్ నాయక్ గుగులోతు బాలు నాయక్ భూక్య మోత్య అనూష తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవు వరులను ఆశీర్వదించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజులి ......



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం కొదుమూరు గ్రామానికి చెందిన రాచబంటి వెంకటేశ్వర్లు జయమ్మ గార్ల ఏకైక పుత్రుడు కిరణ్ వివాహం జ్యోతి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఆ వివాహానికి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల నాయకులు మంకెన రమేష్, జిల్లా రైతు సంగం అధ్యక్షులు మాదినేని రమేష్, చింతకాని సొసైటీ వైస్ చైర్మన్ మాదినేని రవి,బొగ్గరపు రాంబాబు పిన్నెల్లి శ్రీనివాస్ అడ్వకేట్ కన్నెబోయిన నాగేశ్వర రావు,నన్నక నరసింహారావు, మాజీ సర్పంచ్ రచ్చబంటి రమేష్, మేకపోతుల సైదేశ్వర రావు, ఉప సర్పంచ్ చిట్టీమోదు రాంబాబు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 9.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి, వలిగొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎస్.కె రసూల్, సీనియర్ నాయకులు కాసుల వెంకన్న వేములకొండ గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు తదితర నాయకులు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నేడు శుక్రవారం రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయండి.

- మధిర నియోజవర్గం ఆత్మ కమిటీ డైరెక్టర్ సట్టు వెంకటేశ్వర్లు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్ద నేడు శుక్రవారం జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర సి ఎం రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ డైరెక్టర్ సట్టు వెంకటేశ్వర్లు ఒక ప్రకటన లో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఋణమాఫీ, రైతు బంధు 9 వేల కోట్లు, పలు సంక్షేమ పథకాలు అందించిన ప్రజాప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## చిన్న మండవ గ్రామం నుంచి రైతు ఆశీర్వాద సభకు భారీగా తరలిన రైతాంగం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మధిర నియోజకవర్గంలో.. చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డు జగన్నాధపురం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభతో పాటు నిర్వహిస్తున్న రైతు అగ్రి షోకు చిన్న మండవ గ్రామ రైతులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. చిన్న మండవ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ప్రత్యేక వాహనాల్లో సభకు తరలించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత, నూతన పరికరాలు, పంటల సాగులో వినూత్న విధానాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు రైతులు ఆసక్తి కనబరిచారు.లి

రైతు సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, వ్యవసాయాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై అవగాహన కల్పించే వేదికగా రైతు అగ్రి షో ఉపయోగపడుతుందని సభతో పాటు అగ్రి షోను సందర్శించేందుకు చిన్న మండవ రైతులు ఉత్సాహంగా తరలివెళ్లడం విశేషంగా నిలిచింది.

## చింతకాని గ్రామం నుండి సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ఆధ్వర్యంలో

రైతు ఆశీర్వాద సభకు అధిక సంఖ్యలో బయలుదేరిన వెళ్లిన రైతులు...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మధిర నియోజకవర్గంలో.. చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డు జగన్నాధపురం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభతో పాటు నిర్వహిస్తున్న రైతు అగ్రి షోకు చింతకాని గ్రామ రైతులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. చింతకాని గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ప్రత్యేక వాహనాల్లో సభకు తరలించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత, నూతన పరికరాలు, పంటల సాగులో వినూత్న విధానాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు రైతులు ఆసక్తి కనబరిచారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, వ్యవసాయాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై అవగాహన కల్పించే వేదికగా రైతు అగ్రి షో ఉపయోగపడుతుందని సభతో పాటు అగ్రి షోను సందర్శించేందుకు చింతకాని రైతులు ఉత్సాహంగా తరలివెళ్లడం విశేషంగా నిలిచింది.

## దళిత బంధు మిగిలా డబ్బులు వెంటనేమంజూరు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కుకు వినతి పత్రం అందజేసిన మండల మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** 9/7/2026 రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జగనాథపురంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో చింతకాని మండలంలో గత ప్రభుత్వం దళిత బంధు ఇవ్వడం జరిగింది చింతకాని మండల 26 గ్రామపంచాయతీలలో కొంతమందికి మూడు లక్షలు నాలుగు లక్షలు ఐదు లక్షల రూపాయలు మిగిలి ఉన్న డబ్బులు వాళ్ళ ఏ స్కీము పెట్టుకుంటే ఆ స్కీముకు మిగిలి ఉన్న డబ్బులు వెంటనే మంజూరు చేయాలని నేడు మీటింగ్ కు మన రాష్ట్ర సీఎం శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్నారు వారికి ఈ విషయం తెలియపరుస్తూ దళిత బంధు మిగిలిన డబ్బులు వెంటనే మంజూరు చేయాలని భట్టి కి వినతి పత్రం ఇస్తూ వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు మాదిగ మండల నాయకులు బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంధం జగజీవన్ రావు మాదిగ ముదిగొండ మండల అధ్యక్షులు కొత్తపల్లి నరసింహా మాదిగ తదితరులు పాల్గొని వినతిపత్రం ఇవ్వటం జరిగినది

# ములుగు జిల్లాలో జాతీయ రహదారులను పట్టించుకునే నాథుడే లేడా.!

- "ఆరుగుంటపల్లి కల్వర్టు వద్ద ఐదు కిలోమీటర్ల మేర ట్రాఫిక్"
- "అంబులెన్స్‌లకూ దారి లేక ప్రజల ఆవేదన"
- "ఆరుగుంటపల్లి కల్వర్టు వద్ద ఆర్ అండ్ బి అధికారుల శ్రద్ధ ఏది.?"

**"వెంకటాపురం మండలం సి కె న్యూస్ ప్రతినిధి ఎండి.ముల్తాని."** ములుగు జిల్లా వ్యాప్తంగా ఇసుక రవాణా లారీల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వాజేడు మండలం ఆరుగుంటపల్లి కల్వర్టు వద్ద జాతీయ రహదారిపై భారీగా ఇసుక లారీలు నిలిచిపోవడంతో దాదాపు ఐదు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. గంటల తరబడి వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కల్వర్టు వద్ద వర్షపు నీరు నిల్వ ఉండటంతో రహదారి పూర్తిగా బురదమయంగా మారింది. ఈ బురదలో ఇసుక లారీలు వరుసగా ఇరుక్కుపోవడంతో రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్నాయి. లారీలను బయటకు తీసేందుకు చేసిన ప్రయత్నాలు కూడా ట్రాఫిక్ సమస్యను మరింత తీవ్రతరం చేశాయి.

ఈ ట్రాఫిక్ కారణంగా అత్యవసర వైద్య సేవలు కూడా తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అనారోగ్యంతో ఆసుపత్రులకు తరలిస్తున్న రోగులను తీసుకెళ్తున్న అంబులెన్స్‌లు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లోనూ వాహనాలు ముందుకు కదలలేని పరిస్థితి ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు ఆరోపిస్తున్నారు.

ప్రతిరోజూ ఈ జాతీయ రహదారిపై వేలాది మంది ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇలాంటి కీలక రహదారిపై తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నప్పటికీ శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆరుగుంటపల్లి కల్వర్టు వద్ద పేరుకుపోయిన బురదను వెంటనే తొలగించి, రహదారిని మరమ్మతు చేయాలని, ఇసుక లారీల రాకపోకలను క్రమబద్ధీకరించి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు జిల్లా యంత్రాంగాన్ని కోరుతున్నారు.




## అటవీ సంపదను పరిరక్షించేందుకు అక్రమ కలప రవాణా, నిల్వలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుంది : కొత్తగూడ అటవీ శాఖ అధికారి వంశీకృష్ణ....

**ముస్మి గ్రామంలో అక్రమ టేకు దుంగల స్వాధీనం.. విస్తృతంగా తనిఖీలు చేపట్టిన అటవీ శాఖ**



**కొత్తగూడ, సి కే న్యూస్ జూలై 9:**
అక్రమంగా నిల్వ ఉంచిన టేకు దుంగలపై అటవీ శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహించి భారీ మొత్తంలో టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నారు.

విశ్వసనీయ సమాచారం మేరకు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ముస్మి గ్రామంలో అటవీ అభివృద్ధి అధికారి (ఖీణూ) గూడూరు, అటవీ పరిధి అధికారి (ఖీ=ూ) కొత్తగూడ ఆధ్వర్యంలో సెక్షన్ అధికారులు, బీట్ సిబ్బంది, బేస్ క్యాంప్ సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా గుర్తించిన ఓ ఇంటిని సోదా చేయగా సుమారు 68 టేకు దుంగలులి (మంచి, దెబ్బతిన్న దుంగలు కలిపి) లభ్యమయ్యాయి.

స్వాధీనం చేసుకున్న టేకు దుంగలను కొత్తగూడ రేంజ్ కార్యాలయానికి తరలించి చట్టపరమైన ప్రక్రియను ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. అలాగే అందిన సమాచారం మేరకు మరికొన్ని అనుమానాస్పద ఇళ్లలో కూడా విస్తృతంగా తనిఖీలు కొనసాగుతున్నాయని, అక్రమంగా నిల్వ ఉంచిన మరిన్ని టేకు దుంగలు గుర్తిస్తే వాటిని కూడా స్వాధీనం చేసుకుని అటవీ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని కొత్తగూడ రేంజ్ అధికారి వంశీకృష్ణ వెల్లడించారు.

అటవీ సంపదను పరిరక్షించేందుకు అక్రమ కలప రవాణా, నిల్వలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ప్రజలు కూడా అక్రమ అటవీ కార్యకలాపాలపై సమాచారం అందించి శాఖకు సహకరించాలని కొత్తగూడ రేంజ్ అధికారి వంశీకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**గంగారం మండలాన్ని గుడుంబా రహిత మండలంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ల తీర్మానం**

**కేక్ కటింగ్, మొక్కల పెంపుతో పాటు ప్రజా సంక్షేమ తీర్మానాలు**



**గంగారం, మహబూబాబాద్ జిల్లా: సి కే న్యూస్ జూలై 9:**
తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు, ములుగు ఎమ్మెల్యే శ్రీమతి డా. దనసరి అనసూయ అలియాస్ సీతక్క గారి జన్మదిన వేడుకలను గంగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.

మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క గారి బర్త్ డే కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా "హరిత తెలంగాణ" లో భాగంగా మండల కేంద్రంలో మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు.

ముఖ్య తీర్మానం:
మంత్రి సీతక్క గారి జన్మదిన పురస్కరించుకొని జరిగిన సమావేశంలో గంగారం మండలంలోని సర్పంచులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

"గంగారం మండలాన్ని గుడుంబా రహిత మండలంగా తీర్చిద్దడమే మా లక్ష్యం. యువతను చెడు వ్యసనాల నుండి కాపాడి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేస్తాం. మంత్రి సీతక్క అక్క స్ఫూర్తితో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం" అని తీర్మానంలో పేర్కొన్నారు.

అనంతరం ఏర్పాటు చేసిన వయోవృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీతక్క అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల మాజీప్రజాప్రతినిధులు,సర్పంచులు, ఉపసర్పంచ్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ అంజనేయ స్వామి ధ్వజస్తంభం, బొడ్రాయి,విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న - బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి



బాసు హనుమంతు నాయుడు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం నేతివోనిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ అంజనేయ స్వామి, శివ పార్వతి,గణపతి, నందీశ్వర, నవగ్రహ, నాగదేవత,బొడ్రాయి,ధ్వజస్తంభం మరియు వాల్మీకి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు హాజరై,కొబ్బరికాయలు కొట్టి,ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వార్ల ఆశీస్సులను పొందారు.. అనంతరం బాసు హనుమంతు నాయుడుని గ్రామ సర్పంచు,నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతక ముందు,గ్రామ సర్పంచు,నాయకులు,గ్రామస్తులు బాసు హనుమంతు నాయుడుని డోలు మేళాలతో బాణాసంచ కాలుస్తూ,పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామంలో దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి నెలకొల్పుతోందని పేర్కొన్నారు.... గ్రామంలో ధ్వజస్తంభం,బొడ్రాయి,విగ్రహ ప్రతిష్ట చేసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు.స్వామివార్ల ఆశీస్సులతో నియోజకవర్గ మరియు గ్రామ ప్రజలు,రైతులు ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు పద్మ వెంకటేష్ నాయక్,శేఖర్ నాయుడు,అవని శ్రీ,మోనేష్,జనార్దన్,హనుమంతు, వెంకటేష్ నాయుడు ,ఇద్దుంగోవిందు, జయరాములు,నాగేంద్ర,గంజిపేట అరవింద్,చిన్న,రజిని బాబు,పెద్ద ఈరన్న, తిమ్మప్ప,నరసింహులు,అశోక్, పరమేష్,మహేష్, ఆంజనేయులు,చిన్న తిమ్మప్ప, హరికృష్ణ,రమేష్,నాగరాజు,పరశురాముడు,లక్ష్మణ, మల్లికార్జున్, మహేందర్, నరేష్,రవి, వీరేష్, భాస్కర్,నరసింహులు, గోవిందు,మరియు పార్టీ నాయకులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో వేగం పెంచాలి

- పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ములుగు ఆర్డీవో క్రిష్ణవేణి
- క్షేత్రస్థాయి సిబ్బందికి కీలక ఆదేశాలు



**సి కే న్యూస్ జూలై 9:**
ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కృష్ణవేణి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కొత్తగూడ మండలంలోని కొత్తగూడ గ్రామపంచాయతీ, పొగుళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను కొత్తగూడ తహసిల్దార్ రాజుతో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పనుల పురోగతిని పరిశీలించిన ఆర్డీవో, పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), గ్రామస్థాయి క్షేత్ర సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా డేటాను నమోదు చేయాలని సూచించారు.

అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పారదర్శకత, కచ్చితత్వం, వేగంతో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

ఈ తనిఖీల్లో తహసీల్దార్, తో పాటు డిప్యూటీ తహసీల్దార్ (ఎన్నికలు), రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ), గ్రామ పంచాయతీ అధికారి (జీపీఓ), బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నామకరణం ఢ ఎంగేజ్మెంట్ వేడుకలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**
ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మిట్టదొడ్డి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు యు.తిరుమలేష్ గారి కుమార్తె నామకరణం మహోత్సవానికి హాజరై, చిన్నారిని ఆశీర్వదించారు....

అదే విధంగా, గద్వాల మండలం మేళ్లచెరువు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రాయపురం వీరేష్ బావమరిది మండ్ల శేఖర్ గారి ఎంగేజ్మెంట్ వేడుకకు హాజరై,కాబోయే నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించారు....

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,మరియు తదితరులు పాల్గొన్నారు.....

## సంపాదకీయం

# గుడిలో గోల్‌మాల్!

భారతదేశంలో ఆధ్యాత్మికత జీవనవిధానమే కాదు.. బృహత్తర ఆర్థిక వ్యవస్థ కూడా. 2022లో దేశీయ మతపర్యాటక సందర్శనలు 140 కోట్లు దాటాయని ప్రభుత్వ అంచనాలు చెబుతున్నాయి. 2024లో ఈ రంగం ఆదాయం సుమారు 1,080 కోట్ల డాలర్లుగా లెక్కతేలితే.. 2030ల ఆరంభానికి ఇది రెట్టింపు కావొచ్చని అంచనా. 2024 జనవరిలో ప్రారంభమైన అయోధ్య రామమందిరం ఆ ఒక్క ఏడాదిలోనే 16 కోట్ల మందికిపైగా భక్తులను ఆకర్షించింది. కేంద్ర బడ్జెట్లలో 'ఆధ్యాత్మిక కారిడార్ల' ప్రకటనలు షరా మామూలయ్యాయి. 'ప్రసాద్', 'స్వదేశ్ దర్శన్'వంటి పథకాల కింద ఆలయనగరాల మౌలిక వసతులకు వేల కోట్ల ప్రజాధనం మంజూరవుతోంది. విశ్వాసం, ఉపాధి, ప్రాంతీయాభివృద్ధి, పర్యాటకం.. ఇలా నాలుగు ప్రయోజనాలు ఒక్కచోట కలవడం నిజంగా శుభపరిణామమే. కానీ ఈ విజయాన్ని కొలుస్తున్న కొలమానాలే సమస్యగా మారాయి. భక్తుల రద్దీ, హోటళ్ల ఆక్యుపెన్సీ, రిబ్బన్ కటింగ్‌ల గణాంకాల చుట్టూనే చర్చ తిరుగుతోంది తప్ప.. పారిశ్రామికస్థాయిలో జనసందోహాన్ని, నగదు ప్రవాహాలను నిర్వహిస్తున్న సంస్థల పాలనావ్యవస్థ ఎలా ఉందన్న ప్రశ్నపై దృష్టి పెట్టేవారే కరవయ్యారు. ఆ నిర్లక్ష్యానికి మూల్యమెంతో ఏడాది వ్యవధిలో వెలుగుచూసిన వరుస కుంభకోణాలు కళ్లకు కడుతున్నాయి. తిరుపతి లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారం, శబరిమలలో బంగారం మాయం కేసు, పూరీ రథయాత్ర తొక్కిసలాట విషాదం.. వీటికి కొనసాగింపుగా ఇప్పుడు అయోధ్య రామమందిరంలోనే విరాళాల దోపిడీ ఆరోపణలు దేశాన్ని నివ్వెరపరుస్తున్నాయి. వృత్తిపరమైన పర్యవేక్షణ లోపాన్ని అంగీకరించిన శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు.. ఇకపై సీఈఓ నియామకానికి సిద్ధమవడం ఈ సంక్షోభ తీవ్రతకు అద్దం పడుతోంది. దైవసన్నిధిలో సైతం దొంగలు పడుతున్నారంటే.. లోపం భక్తిలో కాదు, పాలనా వ్యవస్థలోనే ఉందని ప్రత్యేకంగా చెప్పాలా?

ఈ ఉదంతాలను విడివిడిగా చూస్తే వేర్వేరు కేసులే. కానీ అన్నింటి వెనుకా ఒకే మూలకారణం.. జవాబుదారీతనం లేని పాలనా నిర్మాణం! తిరుమల తిరుపతి దేవస్థానం విషయమే తీసుకుంటే, లడ్డూ ప్రసాదానికి కనీసం 2019 నుంచే కల్తీ నెయ్యి సరఫరా అవుతోందని సిట్ చార్జిషీటు తేల్చింది. ఈ ఏడాది జనవరిలో నెల్లూరు కోర్టులో దాఖలైన చార్జిషీటులో డెయిరీ కంపెనీల డైరెక్టర్లు సహా 36మంది నిందితులుగా ఉన్నారు. షెల్ కంపెనీల ద్వారా దాదాపు రూ.250 కోట్ల లావాదేవీలు జరిగాయని అందులో పేర్కొన్నారు. ఐదేళ్లపాటు ఈ మోసం నిరాటంకంగా సాగడానికి వ్యవస్థీకృత లంచగొండితనమే కారణం. ప్రస్తుతం ఈ కేసులో మనీలాండరింగ్ కోణాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తవ్వుతోంది. ఇక శబరిమలలో ఆలయ బంగారానికి బదులు నాసిరకం బంగారు పూతపూసిన వైనం భక్తకోటిని కలచివేసింది. తాజాగా అయోధ్యలో బయటపడిన అక్రమాల తీరు మరీ దారుణం. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించిన సిట్.. కౌంటింగ్ సిబ్బంది నగదు కట్టలను దుస్తులు, జేబులు, బూట్లలో దాచుకున్న దాదాపు 70 అనుమానాస్పద ఘటనలను గుర్తించింది. ఇది పథకం ప్రకారం సాగిన నిరంతర దోపిడీ అని తేల్చింది. కౌంటింగ్ గదిలోకి వెళ్లేవారికి, బయటకు వచ్చేవారికి కనీసం తనిఖీలు కూడా లేకపోవడం విస్మయపరుస్తోంది. ఈ కేసులన్నింటినీ కలిపే సూత్రం ఒక్కటే.. కార్పొరేట్ ప్రపంచంలో అక్రమాల నివారణకు ఉద్దేశించిన అకౌంటింగ్ వ్యవస్థ ఆలయాల్లో పూర్తిగా కొరవడటం. స్వతంత్ర డైరెక్టర్లు, తప్పనిసరి ఆడిట్ కమిటీలు, డబ్బు వసూలు చేసేవారు, లెక్కించేవారు ఖజానా నిర్వహించేవారి మధ్య విధుల విభజన, స్కాండల్ పత్రికలకెక్కేదాకా ఆగని విజిల్‌బ్లోయర్ ఛానెళ్లు.. ఇవేవీ మన మహాక్షేత్రాల్లో లేవు. పెద్ద ఆలయాలు ఆచరణలో భారీ ఆర్థిక, ఆతిథ్య సంస్థలుగా రూపాంతరం చెందినా.. వాటి నిర్వహణ మాత్రం కుటుంబ సామ్రాజ్యాల తరహాలోనే సాగుతోంది. అర్చకత్వం మొదలు నియామకాలు, వారసత్వం దాకా అంతా ఒకే వర్గం గుప్పిట్లో ఉండటంతో మతాధికారానికి, పాలనా జవాబుదారీతనానికి మధ్య విభజన రేఖే లేకుండా పోయింది. దీనికితోడు రద్దీ నిర్వహణ వైఫల్యాలు ప్రాణాలను బలిగొంటున్నాయి. వైష్ణోదేవి, శబరిమల, తిరుపతి, పూరీ తొక్కిసలాటలు మొదలు మహాకుంభమేళా దుర్ఘటన దాకా వందల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. భక్తుల తాకిడిని నియంత్రించాల్సిన ట్రస్టులకే రద్దీ పెరిగేకొద్దీ ఆదాయం పెరిగే నిర్మాణం ఉండటం.. సొంత ఖాతాలను తానే ఆడిట్ చేసుకునే కంపెనీ తరహా ప్రయోజన వైరుధ్యం!

మరి దీనికి పరిష్కారమేమిటి? ప్రపంచవ్యాప్త ఉత్తమ విధానాలు మనకు దిక్సూచిగా నిలుస్తాయి. ఒకేరోజు ఒకేచోటుకు 15 లక్షల మందికిపైగా చేరుకునే హజ్ యాత్రను సౌదీ అరేబియా కృత్రిమ మేధ ఆధారిత వేదికలు, కోటా-టైమ్‌స్లాట్ ప్రవేశ నియంత్రణతో నడిపిస్తోంది. వాటికన్ ఆకస్మిక తనిఖీలు చేసే ఆడిటర్ జనరల్ కార్యాలయం, నిధుల సంరక్షణను-పర్యవేక్షణను వేరుచేసే ఆర్థిక సచివాలయంతో తన ఆర్థిక పాలనను పునర్నిర్మించుకుంది. జపాన్ ఆలయాలు నిర్ణీత సమయ ప్రవేశం, వృత్తిపరమైన పారిశుద్ధ్య కాంట్రాక్టులు, వ్యాపారుల కఠిన లైసెన్సింగ్‌తో ఆదర్శంగా నిలుస్తున్నాయి. తిరుపతి మినహా మన ఆలయనగరాల్లో ఎక్కడ చూసినా పొంగిపొర్లే చెత్తకుండీలు, అధ్వాన పారిశుద్ధ్యం, నడకదారులను ఆక్రమించిన హాకర్లు, సంఘటిత యాచక ముఠాలు, తనిఖీల్లేని అనధికార హోటళ్లే దర్శనమిస్తాయి. వీటి పరిష్కారానికి భారీ బడ్జెట్లు అవసరం లేదు.. పూజా, వాణిజ్య, రవాణా ప్రాంతాలను వేరుచేసే మున్సిపల్‌స్థాయి మాస్టర్ ప్లానింగ్ చాలు. కాకపోతే క్రమం ముఖ్యం.. ప్రచార ఆర్భాటాల కంటే ముందు మౌలిక వసతులు, పాలనా వ్యవస్థలు పటిష్ఠం కావాలి. ఆచార వ్యవహారాల్లో అర్చకులకు పూర్తి స్వయంప్రతిపత్తి ఇస్తూనే.. ఆర్థిక, నిర్వహణ వ్యవహారాలను కఠిన ప్రభుత్వ పర్యవేక్షణ పరిధిలోకి తేవాలి. భారీ ఆలయాలను 'ధార్మిక కార్పొరేషన్లు'గా పరిగణించి, ప్రభుత్వం మౌలిక వసతులు, నిధులు సమకూర్చే పెద్ద ఆలయాల, సంబంధిత ట్రస్టుల నిర్వహణకు జాతీయ చట్టం తేవాలి. స్వతంత్ర డైరెక్టర్లు, ఆడిట్‌లకు కనీస ప్రమాణాలు, రద్దీ సామర్థ్య పరిమితులు, పారిశుద్ధ్యం, వెండర్ లైసెన్సింగ్ నిబంధనలను సలహా స్థాయిలో కాకుండా చట్టబద్ధ కోరలతో అందులో పొందుపరచాలి. "పర్యవేక్షణ అనే బాధ్యతకు వృత్తిపరమైన క్రమశిక్షణ అవసరం" అని అయోధ్య ట్రస్టు కోశాధికారే అంగీకరించడం ఈ దిశగా తొలి అడుగు. కోట్లాది భక్తుల విశ్వాసం, వేల కోట్ల ప్రజాధనం ముడిపడిన వ్యవస్థల ప్రక్షాళనకు ఇంకెన్ని కుంభకోణాలు జరగాలి? సురక్షితమైన, సక్రమంగా నిర్వహించే ఆలయాలు భక్తుల హక్కు. దాన్ని గుర్తుచేయడానికి మృతుల లెక్కలో, స్కాండళ్ల జాబితానో అవసరం కాకూడదు!

## పనికొచ్చే పలుకు



# ఎదగడానికి ప్రతి మలుపూ.. ఓ కొత్త దారే!

"జీవితమనేది చాక్లెట్ బాక్స్‌లాంటిది. అందులో ఏముందో ఎవరికీ తెలియదు" అని 'ఫారెస్ట్ గంప్' సినిమాలో గొప్ప డైలాగ్ ఉంటుంది. జీవితంలో చాలా అవకాశాలు మన ముందస్తు ప్రణాళికలు లేకుండానే వస్తాయి. అలాగే ఊహించని ఎదురుదెబ్బలు మనల్ని వేరే దారి పట్టేలా చేస్తాయి. ఇలాంటి అనిశ్చిత పరిస్థితులలో, ప్రసిద్ధ రచయిత్రి గేల్ ఫర్మాన్ చెప్పిన ఒక మాట మనకు జీవిత సత్యాన్ని గుర్తుచేస్తోంది.

"జీవితం మిమ్మల్ని వేర్వేరు దారుల్లోకి తీసుకెళ్లవచ్చు. కానీ ఏ దారిలో వెళ్లాలో నిర్ణయించుకునే అవకాశం మీకే ఉంటుంది." ఫర్మాన్ చెప్పిన ఈ మాటల వెనుక బాధ్యత, సరైన ఎంపిక అనే రెండు ముఖ్యమైన అంశాలున్నాయి. మన చుట్టూ ఉన్న పరిస్థితులు మన ప్రయాణాన్ని శాసించినప్పటికీ, మన గమ్యస్థానాన్ని అవే నిర్ణయించాల్సిన అవసరం లేదు. కొత్త కెరీర్‌ను ఎంచుకోవడం, నచ్చని బంధాలనుంచి బయటకు రావడం, లేదా చెడు అలవాట్లను మార్చుకోవడం.. ఇలా మనం తీసుకునే ప్రతి చిన్న నిర్ణయం మన జీవితాన్ని కొత్త మలుపు తిప్పుతుంది. సరైన దారి కోసం ఎదురుచూస్తూ కాలం గడపడంకంటే, ప్రస్తుతం ఉన్న అవకాశాలతోనే ఉత్తమమైన నిర్ణయాలు తీసుకోవాలన్నది ఫర్మాన్ చెప్పే మాట. మన జీవిత గమనం కేవలం అదృష్టంమీదే కాకుండా, రోజువారీ జీవితంలో మనం చేసే ఎంపికలపైనే ఆధారపడి ఉంటుంది.

సోషల్ మీడియా యుగంలో ఉన్న మనం, ఇతరుల జీవితాల్లోని సంతోషకరమైన క్షణాలను చూస్తూ తరచుగా మనల్ని తక్కువ చేసుకుంటుంటాం. పక్కవారి దారే బాగుందనే భ్రమలో బతుకుతుంటాం. కెరీర్ సవాళ్లు, ఆర్థిక ఇబ్బందులు, సాంకేతిక మార్పులవల్ల భవిష్యత్తు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియని అయోమయం ప్రతి ఒక్కరిలోనూ నెలకొంది. ఇలాంటి సమయంలో ఫర్మాన్ మాటలు మనకు సరికొత్త ఆలోచననిస్తాయి. విజయమనేది ఎప్పుడూ ముందుగా నిర్ణయించిన దారిలో వెళ్లడం వల్ల మాత్రమే రాదు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడం ద్వారానే అద్భుతమైన విజయాలు సాధించవచ్చని ఫర్మాన్ మాటల్లోని అంతరార్థం. పొరబాటున తప్పుడు నిర్ణయం తీసుకున్నా జీవితం ముగిసిపోలేదని, నువ్వు తీసుకునే కొత్త మలుపు మరో కొత్త అవకాశాన్ని ఇస్తుందన్న ఆత్మవిశ్వాసాన్ని నింపే మాట కూడా!

గేల్ ఫర్మాన్ ఎవరు?

గేల్ ఫర్మాన్ అమెరికాకు చెందిన ప్రముఖ నవలా రచయిత్రి. ప్రధానంగా యువతను ఆకట్టుకునే నవలలు రాయడంలో ఆమె దిట్ట. ఆమె రాసిన 'ఇఫ్ ఐ స్టే' నవల 'న్యూయార్క్ టైమ్స్' బెస్ట్ సెల్లర్ జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. ఈ పుస్తకం ఆధారంగా క్లో గ్రేస్ మోరెట్జ్ ప్రధాన పాత్రలో ఒక హాలీవుడ్ సినిమా కూడా తెరకెక్కింది. 2009లో ప్రచురితమైన ఈ పుస్తకంనుంచే నేటి ప్రత్యేక సూక్తిని సేకరించారు.

రచయిత్రిగా మారకముందు ఫర్మాన్ 'సెవెంటీన్' మ్యాగజైన్‌లో పనిచేశారు. ఆ తర్వాత ఎల్లే, కాస్మోపాలిటన్, గ్లామర్‌వంటి ప్రసిద్ధ పత్రికలకు ఫ్రీలాన్సర్‌గా వ్యాసాలు రాశారు. 2002లో తన భర్తతో కలిసి చేసిన ప్రపంచ పర్యటన అనుభవాల ఆధారంగా ఆమె రాసిన మొదటి పుస్తకం 'యూ కాంట్ గెట్ దేర్ ఫ్రమ్ హియర్' మంచి గుర్తింపు తెచ్చుకుంది. 'సిస్టర్స్ ఇన్ శానిటీ' ఆమె రాసిన మొదటి యువత నవల.


# గతంపై.. గండ్ర గొడ్డలి!?




ఒక సినిమా విడుదల కావడానికి మూడేళ్లు పట్టింది. కానీ మూడు రోజుల్లో తెరమరుగైంది. పంజాబ్ మిలిటెన్సీ కాలంనాటి చీకటి అధ్యాయాన్ని తెరపైకి తెచ్చిన 'సత్లుజ్' చిత్రం ఓటీటీ వేదికనుంచి హఠాత్తుగా మాయం కావడం దేశవ్యాప్తంగా చర్చ రేకెత్తిస్తోంది. ఇక్కడే -చరిత్రంటే భయపడుతున్నదెవరు? అన్న ప్రశ్న మస్తిష్కం మీదకు రాకమానదు. హనీ ట్రెహాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఎనభై, తొంభైలనాటి అల్లకల్లోల పంజాబ్‌ను పునర్దర్శింపజేసే ప్రయత్నం. మానవ హక్కుల కార్యకర్త జస్వంత్ సింగ్ ఖాల్రా జీవితం దీనికి ఆధారం. మిలిటెన్సీ యేళ్లలో వేలాది అనామక మృతదేహాలను అక్రమంగా దహనం చేశారన్న ఆరోపణలను వెలుగులోకి తెచ్చిన ఖాల్రా.. 1995లో అపహరణకు గురై అదృశ్యమయ్యాడు. సుమారు 25 వేల అనామక మృతదేహాల అక్రమ దహనాలు, బలవంతపు అదృశ్యాలపై ఆయన సాగించిన పరిశోధనలు జాతీయ స్థాయిలో మానవ హక్కుల ఉల్లంఘనలపై దృష్టి మళ్లించాయి. పోలీసు కస్టడీలోకి తీసుకున్న అనంతరం ఖాల్రా కనిపించకుండా పోగా, తర్వాత జరిగిన న్యాయ విచారణలో పలువురు పోలీసు సిబ్బందికి శిక్షలుపడ్డాయి. ఇంతటి చారిత్రక నేపథ్యమున్న చిత్రం ప్రయాణం మొదటినుంచీ ముళ్లబాటే. 2022లో సెన్సార్ బోర్డుకు సమర్పించగా ఏకంగా 127 కట్‌లు సూచించడంతోపాటు 'పంజాబ్ 95' అన్న అసలు టైటిల్‌ను మార్చాలని బోర్డు పట్టుబట్టింది. మూడేళ్ల నిరీక్షణ తర్వాత ఎలాంటి కట్స్ లేకుండా 'సత్లుజ్' పేరిట గత శుక్రవారం ఓటీటీలో విడుదలైన ఈ సినిమా.. భారత కేటలాగ్ నుంచి అకస్మాత్తుగా మాయమైంది. విదేశాల్లో మాత్రం అందుబాటులోనే ఉంది. తొలగింపునకు కారణంగా వేదిక సంస్థ 'ప్రస్తుత పరిణామాలు' అన్న అస్పష్ట వివరణ మాత్రమే ఇచ్చింది. మరోవైపు ఐటీ నిబంధనలు-2021 కింద ఏర్పాటైన అంతర్విభాగ కమిటీకి ఈ సినిమాను సవివర పరిశీలనకు కేంద్రం నివేదించే అవకాశముందన్న వార్తలు వినిపిస్తున్నాయి. సినిమా ప్రజలపై చూపే ప్రభావంపై ప్రభుత్వానికి ఆందోళన ఉందనేది దీన్నిబట్టి స్పష్టం. "సినిమాలో ఒక్క కట్ ఉన్నా నేను ప్రమోట్ చేసేవాడినే కాదు" అని ప్రోటగానిస్ట్ దిల్జీత్ దోసాంజ్ ప్రకటించడం వివాదానికి మరింత ఆజ్యం పోసింది. ప్రశ్న సినిమాది కాదు.. మూడు దశాబ్దాల క్రితంనాటి గాయాలను పరిశీలించుకునే హక్కు ప్రజలకు ఉందా లేదా అన్నదే!

ఈ పరిణామంపై పంజాబ్ రాజకీయ పక్షాలన్నీ ఒక్కతాటిపైకి రావడం విశేషం. అధికార ఆప్, కాంగ్రెస్, శిరోమణి అకాలీదళ్.. పార్టీలకతీతంగా అందరూ ప్రస్తుత నిర్ణయాన్ని ఖండించారు. ఓటీటీ సంస్థ సొంతంగా ఈ నిర్ణయం తీసుకుని ఉండదన్నది వారి ఉమ్మడి అనుమానం. రాష్ట్రానికి బాధాకరమైన గతముందని, దాన్ని సెన్సార్‌షిప్ ద్వారా చెరిపేయలేరన్నది వారి వాదన. "ఇది సామూహిక జ్ఞాపకాలపై, సత్యంపై, భావప్రకటన స్వేచ్ఛపై దాడి. పంజాబ్ తన గతాన్ని నిజాయతీగా ఎదుర్కోవాలి తప్ప అణచివేతతో కాదు" అన్న అకాలీదళ్ అధ్యక్షుడి వ్యాఖ్యలు ఈ ఆవేదనకు అద్దం పడతాయి. మిలిటెన్సీ కాలంలో అత్యధిక భాగం కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సైతం చరిత్రను నీడల్లో ఉంచే ప్రయత్నాలను వ్యతిరేకించడం ఆసక్తికరం. ఖాల్రా అపహరణ, హత్య చుట్టూ జరిగిన పోలీసు దౌర్జన్యాన్ని చిత్రం కళ్లకు కడుతుందని ఆ పార్టీ అంటోంది. వివిధ సిక్కు సంస్థలూ చిత్రం తొలగింపుపై ఆగ్రహం వ్యక్తం చేయగా.. బీజేపీ మాత్రం నాన్చుడు ధోరణి ప్రదర్శిస్తోంది. రాజకీయంగా వివాదాస్పదమైన ఇతర చిత్రాలు అదే వేదికపై యథేచ్ఛగా అందుబాటులో ఉండగా ఈ ఒక్క చిత్రాన్నే తొలగించడం.. కంటెంట్ విధానాల్లో అస్థిరతపై, దేశంలో భావప్రకటన స్వేచ్ఛ స్థితిగతులపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఒకే గీటురాయి అందరికీ వర్తించనప్పుడు అది సెన్సార్‌షిప్ కాదు.. ఎంపిక చేసుకున్న చరిత్ర నిర్మాణమవుతుంది. నిజానికి పంజాబ్ గతం గురించి దాచడానికేమీ లేదు. అన్నీ నమోదైన చారిత్రక వాస్తవాలే! భారత రాజ్యాంగ చట్రంలో ఇమడని వేర్పాటు భావజాలాన్ని ఒకప్పుడు ఆ రాష్ట్రం మోసిందన్నది నిజం. ఖలిస్తాన్ వాదులు తమ డిమాండ్ల సాధనకు ఆయుధాలు చేతబట్టారన్నదీ నిజమే. రాజ్యాంగం, చట్టం ప్రకారం నడుచుకోవాల్సిన ఏ ప్రభుత్వమూ దాన్ని ఆమోదించజాలదు. అదే సమయంలో.. ఆ వేర్పాటువాద వాదనకు బీజం ఎక్కడ పడింది? దాన్ని ఎవరు ప్రోత్సహించారు? రాజ్యం దాన్ని ఎలా అణచివేసింది? అందులో ఎవరెవరు ఎంతగా నలిగిపోయారన్న ప్రశ్నలన్నీ చరిత్ర నిర్దాక్షిణ్య పరిశీలనకు గురికాక తప్పవు. భవిష్యత్ తరాలు వాటిని కచ్చితంగా ప్రశ్నిస్తాయి. పంజాబ్ గత జ్ఞాపకాల్లో ప్రతి పేజీపైనా రక్తపు మరకలున్నాయి. యూనిఫాంలోని మనుషుల చేతిలోనూ, ఉగ్రవాదుల చేతిలోనూ రాజ్యాంగ హక్కులు, మానవ హక్కులు కోల్పోయిన అమాయకులున్నారు. దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన పోలీసులు, జవాన్లున్నారు. ఉగ్రవాదుల తూటాలకు బలైన ప్రధానమంత్రి మొదలు ఎందరో నేతలున్నారు. ప్రమాదకరమైన కలకు ఆకర్షితులై బుగ్గిపాలైన యువకులున్నారు. ఈ జ్ఞాపకాలనుంచి పారిపోవడం అసాధ్యం!

చరిత్రను, దాని తప్పిదాలను అధ్యయనం చేయడం భవిష్యత్తులో వాటిని నివారించడానికి తప్పనిసరి షరతు. చరిత్రనుంచి పాఠాలు నేర్వని జాతి అవే తప్పులను పునరావృతం చేస్తుందన్నది చరిత్రకారుల హెచ్చరిక. ఆ కల్లోల కాలం పునరావృతం కావడాన్ని భారత్ ఎంతమాత్రం భరించలేదు. అందుకే గతాన్ని తొక్కిపెట్టడం కాదు.. ధైర్యంగా ఎదుర్కోవడమే వివేకవంతమైన మార్గం. ప్రపంచవ్యాప్తంగా పరిణత ప్రజాస్వామ్యాలు ఇదే బాటలో నడిచాయి. దక్షిణాఫ్రికా వర్ణవివక్ష అనంతరం 'సత్య-సయోధ్య కమిషన్' ద్వారా తన గాయాలను చర్చించుకుంది. జర్మనీ నాజీ చరిత్రను ఓ పాఠంగా, చీకటి అధ్యాయాన్ని పదేపదే గుర్తుచేసుకుంటూ 'మళ్లీ జరగనివ్వం' అన్న సంకల్పాన్ని తరతరాలకూ అందిస్తోంది. చరిత్రను ఎదుర్కొన్న ఏ సమాజమూ బలహీనపడలేదు; దాచిపెట్టిన సమాజాలే గాయాల పాలయ్యాయి. భారత్‌లోనే జలియన్‌వాలాబాగ్ దురంతం మొదలు ఎమర్జెన్సీ చీకటి రోజుల దాకా ఎన్నో చేదు ఘట్టాలపై సినిమాలు, డాక్యుమెంటరీలు వచ్చాయి. వాటివల్ల దేశం విచ్ఛిన్నం కాలేదు సరికదా.. ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెరిగింది. కళ అనేది సమాజానికి అద్దం. అందులో కనిపించే ప్రతిబింబం నచ్చలేదని అద్దాన్ని పగలగొట్టడం పరిష్కారం కాదు. పైగా డిజిటల్ యుగంలో నిషేధాలు, తొలగింపులు ఫలితాన్నివ్వకపోగా విపరీత ప్రచారాన్ని కట్టబెడతాయి. నిషేధించిన కంటెంట్‌పట్ల ఆసక్తి రెట్టింపవుతుందన్న 'స్ట్రెయిసండ్ ఎఫెక్ట్' గురించి పాలకులు గుర్తెరగాలి. విదేశాల్లో యథేచ్ఛగా అందుబాటులో ఉన్న చిత్రాన్ని స్వదేశంలో అడ్డుకోవడంవల్ల ఒరిగేదేమిటన్న ఇంగితం అవసరం. రాజ్యాంగంలోని 19వ అధికరణ ప్రసాదించిన భావప్రకటన స్వేచ్ఛ కేవలం ప్రియమైన మాటలకే పరిమితం కాదు.. అసౌకర్యమైన సత్యాలకూ అది రక్షణ కవచం కావాలి. సినిమాకు సెన్సార్ ధ్రువీకరణ లభించిన తర్వాత కూడా అదృశ్య హస్తాలతో దాన్ని అడ్డుకోవడం వ్యవస్థల విశ్వసనీయతనే ప్రశ్నార్థకం చేస్తుంది. మూడు దశాబ్దాల క్రితం జరిగిన ఘటనలను తెరపై చూసి చలించిపోయేంత బలహీనమైనది కాదు భారత ప్రజాస్వామ్యం. పంజాబ్ ప్రజలు తమ గతంతో నిజాయతీగా సంభాషించే అవకాశాన్ని కల్పించడమే ప్రభుత్వ బాధ్యత. కేంద్రం ఇకనైనా రాష్ట్ర చరిత్ర పట్ల సత్యసంధత ప్రదర్శించాలి. చరిత్రను బలప్రయోగంతో లొంగదీసుకునే ప్రయత్నాలను విరమించాలి. గతాన్ని చూడనివ్వని కళ్లు.. భవిష్యత్తునూ సరిగ్గా చూడలేవన్నది మరవరాదు! ■




మీ పిల్లలు జీవితంలోని ప్రతి పాఠాన్నీ తమ సొంత తప్పుల ద్వారానే నేర్చుకోవాల్సి వస్తే.. జీవితం అనుభవం దగ్గరే ఆగిపోతుంది. మీరు చేసిన తప్పులు, వాటినుంచి నేర్చుకున్న పాఠాలను పిల్లలతో పంచుకోండి. ఆ అనుభవాలే రేపు వారు జీవితంలో తడబడకుండా, మరింత వేగంగా విజయతీరాలకు చేరుకోవడానికి మార్గదర్శకాలు అవుతాయి. మీ అనుభవమే పిల్లలకు అందించే అతి పెద్ద ఆస్తి. డబ్బు ఖర్చయిపోతుంది. ఆస్తులు చేతులు మారొచ్చు. కానీ మీరు పంచిన జీవితపాఠాలు తరతరాలకూ వెలుగునిస్తాయి. గెలుపు కథలే కాదు, ఓటమి గాయాలనూ ధైర్యంగా చెప్పండి. ఎందుకంటే.. తండ్రి పడిన చోటును తెలుసుకున్న బిడ్డ, అదే గోతిలో మళ్లీ పడడు. అనుభవాన్ని వారసత్వంగా ఇవ్వడమే నిజమైన తల్లిదండ్రుల ఘనత!

-మహాదేవ

## వింతల్లో వింతలు


# రికార్డ్ పేపర్ ఫ్లైట్!



కాగితం విమానం చేయడం చిన్నపిల్లల ఆటే కాదు. ఇటలీలోని పీసా నగర విద్యార్థుల బృందం దాన్నే ప్రపంచ రికార్డుగా మలిచింది. కాగితపు షీట్లు, లీటర్ల కొద్దీ జిగురుతో తయారైన భారీ విమానం పొడవు 7 మీటర్లు. రెక్కల విస్తీర్ణం 20.04 మీటర్లు. బరువు 28.49 కిలోలు. గిన్నిస్ రికార్డుకు అర్హత సాధించాలంటే ఒక్క వ్యక్తే విమానాన్ని విసరాలి, అది గాలిలో కనీసం 15 మీటర్లు ఎగరాలి. 'ఇకారస్' ప్రాజెక్టు బృందం నెలల తరబడి శ్రమించి, తేనెతుట్టె ఆకృతి డిజైన్‌తో బలాన్ని పెంచింది. పరీక్షల్లో మొత్తం 300 కిలోల కాగితం, 60 కిలోల జిగురు వాడారు. జూన్ 25న బోలోన్యాఫియెరె హాలులో జరిగిన ప్రయోగంలో విమానం ఏకంగా 59 మీటర్లు ఎగిరి.. 2013నాటి పాత రికార్డులు చెరిపేసింది. చిన్న ఆలోచనకు పెద్ద పట్టుదల తోడైతే.. కాగితం ముక్కలూ రికార్డులు సృష్టిస్తాయనడానికి ఇదే నిదర్శనం!

# "డీXవీ".. రెండక్షరాల సునామీ!







రెండు అక్షరాలు.. ఒక తేదీ.. అంతే! సోషల్ మీడియాను షేక్ చేయడానికి ధనుష్‌కు ఇంతకుమించి ఏమీ అవసరం లేదని రుజువైంది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మాస్ స్పీడ్‌కు కేరాఫ్ అడ్రస్ అన్న సంగతి తెలిసిందే. ఏటా వరుస సినిమాలతో దూసుకుపోతున్న వెర్సటైల్ నటుడు.. ప్రస్తుతం సెట్స్‌పై ఉన్న ప్రాజెక్టులు చాలవన్నట్టు మరో కొత్త బాంబు పేల్చాడు. తన సోషల్ మీడియా ఖాతాలో "డీఞవీ" అంటూ రెండక్షరాలతో కూడిన మిస్టీరియస్ మెటాలిక్ పోస్టర్‌ను వదిలాడు. ఎలాంటి క్యాప్షన్ లేదు, వివరణ లేదు.. జూలై 10న పూర్తి వివరాలు అన్న హింట్ తప్ప! దీంతో కోలీవుడ్‌తోపాటు తెలుగు ప్రేక్షకుల్లోనూ ఊహాగానాల వరద మొదలైంది. పోస్టర్ విడుదలైన కొద్ది గంటల్లోనే సోషల్ మీడియా వేదికలన్నీ డీకోడింగ్ థియరీలతో నిండిపోయాయి. అభిమానులు డిటెక్టివ్ అవతారమెత్తి.. ఆ 'వీ' ఎవరో తేల్చే పనిలో పడ్డారు!

మరి.. ఆ 'వీ' ఎవరు? ఇదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న? రేసులో ముందున్న పేరు మాత్రం 'మానాడు' ఫేమ్ వెంకట్ ప్రభు. పోస్టర్‌లోని డి, వి అక్షరాల ఔట్‌లైన్ ఆధారంగా ఇది ధనుష్-వెంకట్ ప్రభు కాంబినేషన్ అనే ప్రచారం ఊపందుకుంది. ఈ ప్రాజెక్టు ఇప్పటికే ఖరారై సంతకాలు కూడా పూర్తయ్యాయని, ఇదొక సైన్స్ ఫిక్షన్ లేదా టైమ్ ట్రావెల్ థ్రిల్లర్ కావొచ్చని కోలీవుడ్ ట్రాకర్లు చెబుతున్నారు. ఈ అంచనాలకు బలం చేకూరుస్తూ.. 'కురుంబ' సెన్సేషన్, యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ సాయి అభ్యంకర్ కూడా అదే పోస్టర్‌ను తన ఖాతాలో రీపోస్ట్ చేయడం విశేషం. అదే నిజమైతే ఎప్పుడూ యువన్ శంకర్ రాజాతో జతకట్టే వెంకట్ ప్రభు.. ఈసారి కొత్త మ్యూజికల్ కాంబినేషన్‌కు తెరతీసినట్టే! అయితే కథ ఇక్కడితో ఆగలేదు. వెట్రిమారన్, విధు వినోద్ చోప్రా పేర్లతోపాటు.. ఇండియన్ జేమ్స్ కామెరూన్‌గా పేరొందిన శంకర్ పేరూ తెరపైకి రావడం సస్పెన్స్‌కు మసాలా దట్టించింది. శంకర్ దశాబ్దాలుగా కలలుగంటున్న డ్రీమ్ ప్రాజెక్టు 'వేల్పారి'కి ధనుష్ హీరో కావొచ్చన్న రూమర్లు గట్టిగానే వినిపిస్తున్నాయి. తమిళ సాహిత్యంలో క్లాసిక్‌గా నిలిచిన 'పొన్నియిన్ సెల్వన్' తరహాలో.. సు.వెంకటేశన్ రాసిన 'వేల్పారి' చారిత్రక నవల ఆధారంగా భారీ పీరియాడిక్ చిత్రం తెరకెక్కుతుందని ఎప్పటినుంచో టాక్. మరోవైపు ఈ పోస్టర్ కొత్త సినిమాది కాకపోవచ్చని, మమ్ముట్టి-సాయిపల్లవి కాంబినేషన్‌లో ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న 'ఓం' చిత్రానికి సంబంధించిన అప్‌డేటే కావొచ్చన్న మరో వర్గం వాదనా వినిపిస్తోంది. అక్టోబర్ 16న విడుదల కానున్న ఈ ఫ్రాంచైజీ చిత్రంపై భారీ అంచనాలున్నాయి.

నిజానికి ధనుష్ లైనప్ చూస్తే కళ్లు బైర్లుకమ్మడం ఖాయం. ఇటీవలే విడుదలై నెట్‌ఫ్లిక్స్‌లో మంచి టాక్ తెచ్చుకున్న 'కారా' తర్వాత.. 'ఓం' షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. దీంతోపాటు తమిళరసన్ పచ్చముత్తుతో కమర్షియల్ ఎంటర్‌టైనర్, మారి సెల్వరాజ్‌తో చారిత్రక చిత్రం, వెట్రిమారన్‌తో 'వడ చెన్నై-2' వరుసలో ఉన్నాయి. 'కంగువ' దర్శకుడు శివతోనూ చర్చలు జరుగుతున్నాయన్న సమాచారం. నటుడిగానే కాదు.. దర్శకుడిగా, నిర్మాతగా, గాయకుడిగా బహుముఖ ప్రజ్ఞ చాటుతున్న ధనుష్.. పాన్ ఇండియా స్థాయిలో తనకంటూ ప్రత్యేక మార్కెట్ సృష్టించుకున్నాడు. తెలుగులో 'సార్', 'కుబేర' చిత్రాలతో ఇక్కడి ప్రేక్షకులకూ దగ్గరయ్యాడు. అందుకే ఆయన ప్రతి కొత్త ప్రకటనపైనా తెలుగునాట ఇంతటి ఆసక్తి! మొత్తానికి "పణిందవర్లై విట్టు వైప్పాన్.. పగైత్తవర్లై నట్టు వైప్పాన్" (తలవంచినవారిని వదిలేస్తాడు.. శత్రుత్వం పెంచుకున్నవారిని నాటేస్తాడు) అంటూ ధనుష్ పోస్టర్‌తో జతచేసిన పంచ్‌లైన్ కూడా ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. వెంకట్ ప్రభుతో సైన్స్ ఫిక్షనా? శంకర్‌తో 'వేల్పారి' మహా సంగ్రామమా? లేక ఊహించని మరో ట్విస్టా? ఈ మిస్టరీకి సమాధానం మరికొన్ని గంటల్లో.. అంటే నేడు వీడనుంది. అప్పటిదాకా అభిమానుల గెస్సింగ్ గేమ్ మాత్రం ఫుల్ స్వింగ్‌లో కొనసాగనుంది!

ఫొటో స్టార్!






## మహేష్.. వాట్ నెక్ట్స్?

మహేష్ బాబు ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి' శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అక్టోబర్‌కు పూర్తి కానుండగా, అంతర్జాతీయ స్థాయిలో భారీగా సినిమా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో మహేష్‌బాబు నెక్ట్స్ ప్రాజెక్టుపై టాలీవుడ్‌లో టాప్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం మహేష్‌బాబుకు మైత్రీ మూవీ మేకర్స్‌వంటి అగ్ర నిర్మాణ సంస్థల నుండి భారీ ఆఫర్లు, అడ్వాన్స్‌లు వస్తున్నప్పటికీ, ఆయన ఏ ప్రాజెక్ట్‌కూ సైన్ చేయలేదు. 'వారణాసి' సాధించబోయే క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకుని, ఆయన కేవలం పాన్-ఇండియా స్థాయికే పరిమితం కాకుండా అంతకుమించి ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. టాప్ డైరెక్టర్స్ అంతా బిజీగా ఉండటం కూడా దీనికి ఒక కారణం. రాజమౌళి సినిమా తర్వాత నటుల ఆలోచనలు అంతర్జాతీయ స్థాయిలో ఉంటాయి. 'వారణాసి' చిత్రానికి గ్లోబల్ స్టూడియోల సపోర్ట్ ఉండటంతో, మహేష్ నెక్ట్స్ ప్రాజెక్ట్ కోసం నమ్రతతో కలిసి ఓ కార్పొరేట్ దిగ్గజంతో చర్చలు జరుపుతున్నట్టు టాక్. అయితే 'వారణాసి' విడుదల వరకు మహేష్ ఖాళీగా ఉంటాడా? లేదా ఈ లోపు ఏదైనా చిన్న సినిమా పూర్తి చేస్తారా? అనేది ఏడాది చివరినాటికి క్లారిటీ రావొచ్చు.

## 'లెనిన్'.. నో ప్రీమియర్స్!

అక్కినేని అఖిల్, భాగ్యశ్రీ బోర్సే లీడ్‌రోల్స్‌లో దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కించిన ప్రాజెక్టు 'లెనిన్'. దాదాపు మూడేళ్ల (ఏజెంట్) విరామంతో అఖిల్ తెరపైకి వస్తున్న సినిమా డీసెంట్ బజ్ సొంతం చేసుకుంది. ట్రైలర్‌లో లవ్ స్టోరీ నుంచి రక్తసిక్త గ్రామ కక్షల డ్రామాగా మారే కథనం, అఖిల్ కొత్త అవతారం అంచనాలను పెంచాయి. అయితే రిలీజ్‌కు ముందు అభిమానుల్లో ఒకటే చర్చ.. ప్రీమియర్స్ ఉంటాయా? లేవా అని! ఈమధ్య టాలీవుడ్‌లో పెయిడ్ ప్రీమియర్స్ కల్చర్ బలపడింది. దీంతో 'లెనిన్'కు కూడా ముందురోజు రాత్రి తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్స్ ఉంటాయన్న టాక్ వచ్చింది. రిలీజ్ ప్రెస్‌మీట్‌లో సంగీత దర్శకుడు థమన్ సైతం ప్రీమియర్స్ ప్రస్తావన తేవడంతో ఫ్యాన్స్ ఆశలు రెట్టింపయ్యాయి. కానీ మేకర్స్ మాత్రం భిన్నమైన నిర్ణయం తీసుకున్నారు. ఇండియాలో ప్రీమియర్స్ ఉండవని, తెల్లవారుజామున 5 గంటల షోస్‌తోనే సినిమా మొదలవుతుందన్నది



నిర్మాత నాగవంశీ స్వయంగా ఇచ్చిన క్లారిటీ. ఓవర్సీస్ ప్రీమియర్స్ కూడా భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 4:30కే ప్రారంభం కానుండటంతో.. ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఏకకాలంలో సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. మేకర్స్ నిర్ణయం వెనుక స్మార్ట్ స్ట్రాటజీ లేకపోలేదు. ముందురోజు రాత్రే ప్రీమియర్స్ వేస్తే.. టాక్‌లో ఏమాత్రం తేడా వచ్చినా.. ఓవర్ నైట్‌లో సోషల్ మీడియాలో వైరలై డే-1 కలెక్షన్లపై ప్రభావం చూపే ప్రమాదముంది. అదే ఉదయం షోస్‌తో మొదలుపెడితే రిస్క్ కొంతవరకు తగ్గొచ్చు. అఖిల్ కెరీర్‌కు సినిమా ఎంత కీలకమో తెలిసిందే కాబట్టి.. రిస్క్ తక్కువ మోతాదుకు మేకర్స్ ఫిక్సై ఉండొచ్చు. తిరుపతిలో ఘనంగా నిర్వహించిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో నాగార్జున.. "తెరపై అఖిల్ కనిపించడు, లెనినే కనిపిస్తాడు. పాత్రలో అఖిల్ జీవించాడు" అంటూ కొడుకుపై నమ్మకం వ్యక్తం చేశారు. సో, అఖిల్ కెరీర్‌కు 'లెనిన్' ఎలాంటి బ్రేక్ ఇస్తాడో ఇంకొన్ని గంటల్లో తేలిపోనుంది!

## నితిన్ జోడీగా 'బేబీ' బ్యూటీ!

నితిన్.. బ్యాడ్‌టైం ఫేస్ చేస్తున్నాడు. 'భీష్మ' తర్వాత సరైన హిట్ లేక స్ట్రగుల్‌పడుతున్న హీరో.. గత చిత్రం 'తమ్ముడు' తర్వాత మరో సినిమా మొదలుపెట్టడానికి దాదాపు ఏడాది తీసుకున్నాడు. మధ్యలో పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులు వదిలేసిన నితిన్.. ఫైనల్‌గా సోము-నర్రి అనే కొత్త దర్శక ద్వయంతో నెక్ట్స్ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. బ్లాక్‌బస్టర్ల మీద బ్లాక్‌బస్టర్లు అందిస్తున్న స్టార్ నిర్మాత నాగవంశీ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందుతుండటం విశేషం. మే నెలలో హైదరాబాద్‌లో పూజా కార్యక్రమంతో లాంఛనంగా ప్రారంభమైన సినిమా షూటింగ్ ప్రస్తుతం జోరుగా సాగుతోంది.

అయితే షూటింగ్ మొదలైన కొద్ది రోజులకే సెట్స్‌నుంచి లీక్స్ బయటికొచ్చి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. హైదరాబాద్ మల్కాజ్‌గిరి కాలనీలో జరిగిన షూటింగ్ విజువల్స్‌లో నితిన్ సింపుల్ మిడిల్ క్లాస్ అబ్బాయి గెటప్‌లో కనిపించడం ఆసక్తి రేపింది. ఇంతకుమించిన ట్విస్ట్ హీరోయిన్ విషయంలో ఉంది. లాంచ్ సమయంలో 'మిరాయ్' బ్యూటీ రితికా నాయక్‌ను హీరోయిన్‌గా ఎంపిక చేసినట్టు ప్రకటించారు. కానీ ఆమె స్థానంలో 'బేబీ' బ్యూటీ వైష్ణవి చైతన్య ఎంట్రీ ఇచ్చిందన్న టాక్ ఇటీవల వినిపించింది. సీన్ కట్ చేస్తే.. తాజా లీక్ విజువల్స్‌లో నితిన్ పక్కన వైష్ణవి చైతన్య కనిపించడంతో ఆ టాక్ నిజమేనని తేలిపోయింది. అంటే హీరోయిన్ మారిపోయినట్టేనని కన్ఫర్మ్ చేయొచ్చు!

యూట్యూబర్‌గా కెరీర్ మొదలుపెట్టి 'బేబీ' బ్లాక్‌బస్టర్‌తో స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన వైష్ణవి చైతన్యకు ఇది కీలక ప్రాజెక్టు. సిద్ధూ జొన్నలగడ్డతో 'జాక్' చిత్రంలో నటించిన ఆమెకు నాగవంశీ బ్యానర్‌తో మంచి అనుబంధమే ఉంది. తనలో ఇప్పటిదాకా చూడని బోల్డ్, మాస్ కోణాన్ని త్వరలో చూపిస్తానని గతంలోనే ఆమె తరఫున నాగవంశీ ప్రకటించడం గమనార్హం. మిడిల్ క్లాస్ నేపథ్యంలో సాగే కథలో నితిన్-వైష్ణవి జోడీ ఎలాంటి కెమిస్ట్రీ పండిస్తుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి సురేశ్ బొబ్బిలి సంగీతం అందిస్తుండగా, అనిత్ మదాది సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సాయి సౌజన్య సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. వరుస పరాజయాల నుంచి బయటపడేందుకు కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలవైపు అడుగులేస్తున్న నితిన్‌కు.. హిట్ మెషీన్ నాగవంశీ కాంబినేషన్ కలిసొస్తుందా? కొత్త దర్శక ద్వయం మ్యాజిక్ చేస్తుందా? చూద్దాం!



## బాలయ్య వర్సెస్ కాజల్!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్లలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న బ్యూటీ కాజల్ అగర్వాల్.. లీడ్ పాత్రలతోపాటు హీరోయిన్‌గానూ దూసుకుపోతోంది. తాజాగా నందమూరి బాలకృష్ణ 111వ చిత్రంలో ఆమె కీలక పాత్ర పోషిస్తోన్న సంగతి తెలిసిందే. 'భగవంత్ కేసరి' తర్వాత ఇద్దరి కాంబినేషన్ ఇది రెండోసారి. దీంతో ఆమె పాత్ర చుట్టూ ఇంట్రెస్టింగ్ బజ్ నెలకొంది. చిత్రంలో కాజల్ ముంబై క్రైమ్ బ్రాంచ్ ఆఫీసర్‌గా సీరియస్ రోల్‌లో కనిపించనుందన్నది టాక్. దీనికి బలం చేకూరుస్తూ తాజా ఇంటర్వ్యూలో కాజల్ స్వయంగా క్లారిటీ ఇచ్చింది. బాలయ్య సినిమాలో తన పాత్ర ఫన్నీగా ఉండదని, సీరియస్‌గానే సాగుతుందని తేల్చేసింది. అంటే ఈసారి తెరపై 'బాలయ్య వర్సెస్ కాజల్' ఢీ అంటే ఢీ చూడబోతున్నామన్నమాట!

నిజానికి కాజల్ ఫస్ట్ లుక్ కూడా టాక్‌కు ఊతమిచ్చేలానే ఉంది. జూన్ 19న ఆమె పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో కాజల్.. చీరకట్టులో, కళ్లజోడుతో, జుట్టు ముడివేసుకుని అథారిటీ ఉట్టిపడే సీరియస్ అవతారంలో మెరిసింది. గవర్నమెంట్ ఆఫీస్ నేపథ్యం, చుట్టూ పుస్తకాలు, ఫైళ్లు, చెస్ బోర్డు.. తెలివి, వ్యూహం, అధికారం మేళవించిన పవర్‌ఫుల్ క్యారెక్టర్ అని ఆ పోస్టర్ చెప్పకనే చెప్పింది. దానిపై ఉన్న "ఎవ్రీ స్టార్మ్ హాజ్ ఎ రీజన్" (ప్రతి తుపానుకూ ఒక కారణముంటుంది) అనే ట్యాగ్‌లైన్ ఆమె పాత్ర కథకు ఎంత కీలకమో సూచిస్తోంది. "నటిగా అందరూ అభిమానించే కాజల్ వెనుక ఉన్న అద్భుతమైన వ్యక్తిని తెలుసుకునే అదృష్టం నాకు దక్కింది. ఈ చిత్రానికి హృదయం, బలం, ఆత్మను తెచ్చినందుకు ధన్యవాదాలు" అంటూ దర్శకుడు గోపీచంద్ మలినేని చేసిన ట్వీట్ కూడా ఆమె పాత్ర ప్రాధాన్యాన్ని చాటుతోంది. విశేషమేమిటంటే.. తొలుత ఈ ప్రాజెక్టులో నయనతార పేరు వినిపించగా, ఆమె స్థానంలో మే నెలలో కాజల్ ఎంట్రీ ఇవ్వడం పెద్ద చర్చనీయాంశమైంది. 'భగవంత్ కేసరి'లో కాజల్ పాత్ర పరిమితంగానే ఉన్నా.. ఈసారి మాత్రం ఫుల్ లెంగ్త్ రోల్‌తో ఎక్కువ స్క్రీన్ ప్రెజెన్స్ దక్కనుందని సమాచారం. ప్రస్తుతం ముంబైలో షూటింగ్ శరవేగంగా సాగుతోంది. సంక్రాంతి 2027 కానుకగా చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని సమాచారం. సో, 'తుపాను' వెనుక కారణాన్ని తెరపై చూడాలి!

